తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 12 మార్చి 2025 | పేజీలు-16

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి మృతి

రాయపోల్ మార్చి 11 ప్రజా జ్యోతి



గత కొంత కాలంగా మద్యానికి బానిసకాగా కొద్దిరోజుల క్రితం కుటుంబ సభ్యులు మందలించి అతనితో మద్యం మాన్పించడంతో జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండల కేంద్రానికి చెందిన బ్యాగరి శ్రీను (45) వ్యవసాయం, హమాలీ కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం గజ్వేల్ లో బంధువుల ఇంట్లో శుభకార్యానికి హాజరై సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత భార్య చంద్రకళతో తనకు డబ్బులు ఇవ్వాలని గొడవపడగా, ఆమె డబ్బులు ఇవ్వనని నిరాకరించడంతో మనస్థాపం చెంది, రాత్రి ఇంట్లో నుంచి వెళ్ళిపోయి, గ్రామ శివారులో వ్యవసాయ పొలాల వద్ద చెట్టుకి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఉదయం లేచి చూసేసరికి ఇంట్లో శ్రీను కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతుకగా గ్రామ శివారులో చెట్టుకి ఉరి వేసుకున్న దృశ్యం చూసారు. మద్యానికి డబ్బులు ఇవ్వని కారణంగా మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని భార్య చంద్రకళ ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్ఐ రఘుపతి తెలిపారు.

## హైదరాబాద్‌లో 200వ షోరూమ్ ప్రారంభోత్సవంతో సింపోలో టైల్స్ బాత్‌వేర్

శేరిలింగంపల్లి, మార్చ్ 11 మార్చ్ (ప్రజా జ్యోతి):




భారతీయ సిరామిక్ పరిశ్రమలో అగ్రగామి అయిన సింపోలో టైల్స్ - బాత్‌వేర్, 12-36, /1, సతంరాయ్, శంషాబాద్, హైదరాబాద్, తెలంగాణ-501218 వద్ద తన కొత్త సెఫర్ డిజైన్స్ 200వ డిస్ప్లే గ్యాలరీని విజయవంతంగా ప్రారంభించింది. 11,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ అత్యాధునిక డిస్ప్లే సెంటర్ దక్షిణ భారతదేశంలో ప్రీమియం టైలింగ్ సొల్యూషన్స్‌కు ప్రధాన గమ్యస్థానంగా మారనుంది.కొత్తగా ప్రారంభించబడిన డిస్ప్లే సెంటర్ సింపోలో యొక్క బెస్ట్ సెల్లింగ్,తాజా ఉత్పత్తులను ప్రదర్శిస్తుంది, వీటిలో లార్జ్-ఫార్మాట్ సింటెర్డ్ కాంపాక్ట్ సర్ఫేస్‌లు,16/20 ఎం ఎం అవుట్‌డోర్ టైల్స్, కిచెన్ ప్లాట్‌ఫామ్ టైల్స్, గ్లేజ్ విట్రిఫైడ్ టైల్స్, వాల్ టైల్స్ విప్లవాత్మక స్ట్రాంగ్ఎక్స్ సర్ఫేస్ ఉన్నాయి. ఈ కేంద్రం గ్లిమ్మెర్ టెక్ మరియు పోష్ సర్ఫేస్ మెరుగుదలలను కలిగి ఉన్న రికో-2.0 కలెక్షన్‌ను కూడా హైలైట్ చేస్తుంది. సింపోలో టైల్స్ - బాత్‌వేర్ యొక్క "ఫ్రెష్ ఫ్రమ్ ది పాస్ట్" థీమ్ చరిత్రను ఆధునిక కార్యాచరణతో సజావుగా మిళితం చేస్తుంది. కొత్తగా ప్రారంభించబడిన పోష్ ఉపరితలం అధిక ట్రాఫిక్ ఉన్న ప్రదేశాలకు 10 రెట్లు ఎక్కువ మన్నికను అందిస్తుంది. కీలక సేకరణలుగ్లిఫ్‌స్టోన్, ఆల్చిమియా, వెనిట్టో, స్పార్కో, మార్మోరికా, బసాల్టినో మరియు రాక్‌డెక్‌మన్నిక మరియు సౌందర్యాన్ని పునర్నిర్వచించాయి. ఈ ప్రత్యేకమైన సేకరణ ఇప్పుడు హైదరాబాద్ డిస్ప్లే సెంటర్‌లో అందుబాటులో ఉంది. "సౌందర్యానికి, నాణ్యతకు పేరుగాంచిన హైదరాబాద్ నగరంలో మా కొత్త డిస్‌ప్లే సెంటర్‌ను ప్రారంభించడం మాకు గర్వకారణం" అని సింపోలో గ్రూప్ సిఎండి శ్రీ జితేంద్ర అఘార అన్నారు. పరిశ్రమ యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా వినూత్నమైన మరియు అధిక-నాణ్యత గల సిరామిక్ సొల్యూషన్‌లను అందించడంలో మా నిబద్ధతకు ఈ ప్రారంభం నిదర్శనం. మా వృద్ధి వ్యూహంలో భాగంగా, మేము భారతదేశం అంతటా మా అడుగుజాడలను నిరంతరం విస్తరిస్తున్నాము, అత్యాధునిక సాంకేతికత మరియు స్థిరమైన తయారీ పద్ధతులలో పెట్టుబడి పెడుతున్నాము.

- మిగతా2లో

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వ నాయకుడు బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారం లక్ష్యంగా పనిచేయాలి

**- ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారధన్ మహరాజ్**

వికారాబాద్ ప్రతినిధి మార్చి11(ప్రజా జ్యోతి):



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరు వాడు కాదని,ఆయన అందరి వాడని ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహరాజ్ అన్నారు. సోమవారం రాత్రి వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్ల గ్రామంలో అంబెడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఆర్. అనంతయ్య ఆధ్వర్యంలో అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారదన్ మహరాజ్, ప్రకృతికవి గాయకుడు జయరాజ్ విచ్చేశారు. ఈ సందర్భంగా విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ.... యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని, బడుగు బలహీన వర్గాల ప్రజల పిల్లలను వారి తల్లిదండ్రులు ఉన్నతంగా చదివించాలని సూచించారు. విద్యతోనే ఏదైనా సాధ్యమని అంబేద్కర్ నిరూపించి, రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొంతమందికి పరిమితం కాకుండా అందరి గుండెల్లో గుడి కట్టే విధంగా ప్రయత్నించాలన్నారు. కుల వ్యవస్థను కూకటివేలతో పెకిలించేందుకు అంబేద్కర్ కంటే ముందే సంత్ కబీర్దాస్, శివాజీ మహారాజ్, జ్యోతిరావు పూలే, సాహు మహారాజ్ కృషి చేశారని తెలిపారు.సంత్ కబీర్దాస్, శివాజీ మహారాజ్, జ్యోతిరావు పూలే, సాహు మహారాజ్ ఆలోచన విధానాలను అర్ధం చేసుకుని అంబెద్కర్ రాజ్యాంగ నిర్మాణం చేశారని అన్నారు.రాజ్యాంగం అమలులోకి రావడంతో నిమ్నజాతులకు ఎంతో మేలు జరిగిందన్నారు.బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమానత్వం సాధ్యమవుతుందని చెప్పారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కుల గణన చేసిందని గుర్తు చేస్తూ రాష్ట్రంలో అత్యధికంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ లు 85 శాతం ఉన్నపుడు ముఖ్యమంత్రి పదవి కూడా ఈ జాతుల వారికి ఇవ్వకుండా రెడ్లు(రేవంత్ రెడ్డి) ఎలా పరిపాలన చేస్తారని, ఒక వేళ ముఖ్యమంత్రి పదవి రెడ్లకు,వెలుమలకు కాకుండా బిసి,ఎస్టీ,ఎస్సి లకు అప్పచెప్పనప్పుడు కులగణన ఎందుకని ప్రశ్నించారు.ఇప్పుడిప్పుడే చైతన్యం అవుతున్న బిసి, ఎస్సి,ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీ బుజ్జగించేందుకు ఎమ్మెల్సీ స్థానాలు కట్టబెట్టిందని,బీఆర్ఎస్ కుడా మరో బీసీ బిడ్డను ఎమ్మెల్సీ గా చేస్తుందన్నారు.డాక్టర్ అంబెడ్కర్ రాజ్యాంగం రూప కల్పన చేయకుంటే ప్రజలు ఇంకా అట్టడుగునా అణిచివేతకు గురి అయ్యేవారని, ఆయనను ఈ సమాజం ఎప్పటికీ మరిచిపోరాదని వివరించారు. ప్రకృతి కవి, కవి గాయకుడు జయరాజ్ మాట్లాడుతూ....గ్రామాలలోని ప్రజలు అంబెడ్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని తెలిపారు.

- మిగతా2లో

## ప్రపంచ రికార్డ్ సృష్టించిన బేగంపేట్ విద్యార్థిని పంజాల కార్తీక ను సన్మానించిన రాయపోల్ పిఆర్ యుటిఎస్ మండల శాఖ


**– రాయపోల్ ఎంఈఓ సత్యనారాయణరెడ్డి**



రాయపోల్ మార్చి 11 ప్రజా జ్యోతి

ఆవర్తన మూలకాలను అతి తక్కువ సమయంలో కంఠస్థం చేయడంతో ప్రపంచ రికార్డు సృష్టించిన బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పంజాల కార్తికకు పిఆర్టియు టిఎస్ రాయపోల్ మండల శాఖ తరపున సన్మానం ఘన సన్మానం చేసి అభినందనలు తెలియజేయడం జరిగిందని మండల విద్యశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం రాయపోల్ మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి కార్తీక,సలహాదారుడు కొల్కూరి భాస్కర్ రెడ్డిలను సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పంజాల కార్తీక అనే విద్యార్థి 8 మార్చ్ 2025 న చెన్నై, తమిళనాడు రాష్ట్రంలో జరిగిన పోటీలలో ఆవర్తన పట్టికలలోని 118 మూలకాలను 8 సెకండ్ల 85 మిల్లీ సెకండ్లలో చెప్పి ప్రపంచ రికార్డును సృష్టించిన విద్యార్థిని కార్తీకకు, సలహా దారులు ఉపాధ్యాయులు కొల్కూరి భాస్కర్ రెడ్డిలకు పిఆర్టియు టిఎస్ రాయపోల్ మండల శాఖ తరపున సన్మానించి కార్తీకకు రూ.3వేల ఆర్థిక సహాయంతో పాటు ఒక డిక్షనరీ మరియు డ్రెస్సు అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, రాయపోల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజ్, వడ్డేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, పిఆర్టియు టిఎస్ మండల నాయకులు ఇంద్రసేనారెడ్డి, కనకా రెడ్డి, తులసీదాస్, నాగరాజు, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాగం అనిరుధ్ యాదవ్ జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి,మార్చ్ 11 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ ఛైర్పర్సన్ రాగం సుజాత యాదవ్ గార్ల ప్రథమ తనయుడు రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ జన్మదిన వేడుకను పురస్కరించుకొని కుటుంబ సభ్యులు,సీనియర్ నాయకులు, యువనాయకులు,స్నేహితులు వారి నివాసంలో కలిసి పూలబోకేలు ఇచ్చి, శాలువా కప్పి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాగం అనిరుధ్ యాదవ్ మాట్లాడుతూ తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతిఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.

## హైదరాబాద్‌లో 200వ షోరూమ్ ప్రారంభోత్సవంతో సింపోలో టైల్స్ బాత్‌వేర్

–మొదటిపేజీ తరువాయి

రూ. 350 కోట్ల పెట్టుబడితో తిరుపతిలో మా రాబోయే నాయుడుపేట ప్లాంట్, మా ఉత్పత్తిని స్కేల్ చేయడం మరియు ప్రీమియం టైలింగ్ సొల్యూషన్స్ కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంలో కీలకమైన అడుగు. సింపోలోలో, డిజైన్ ఎక్సలెన్స్, మన్నిక మరియు కస్టమర్ అనుభవంలో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము, సిరామిక్ పరిశ్రమలో మార్కెట్ లీడర్‌గా మా స్థానాన్ని బలోపేతం చేస్తాము. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, తల్లా కృష్ణారెడ్డి (జిఎం – ఎపి – టిజి), ఈ కొత్త డిస్‌ప్లే సెంటర్ ప్రారంభంతో, మేము హైదరాబాద్‌కు అసమానమైన టైల్ షాపింగ్ అనుభవాన్ని తీసుకు వస్తున్నాము. గృహయజమానులు, ఆర్కిటెక్ట్‌లు మరియు డిజైనర్లు వాస్తవ ప్రపంచ నేపథ్యంలో మా అత్యుత్తమ సేకరణలను అన్వేషించడానికి, ఎంచుకోవడానికి సహాయపడటానికి ఈ స్థలం రూపొందించబడింది. అదనంగా, సింపోలో టైల్స్ – బాత్‌వేర్ తిరుపతిలోని నాయుడుపేట ప్లాంట్‌లో రూ. 350 కోట్లు పెట్టుబడి పెట్టింది,ఇది 83 ఎకరాల విస్తీర్ణం



లో విస్తరించి ఉంది. ఈ ప్రాజెక్ట్ ఎఫ్ వై25లో కార్యకలాపాలు ప్రారంభి ంచనుంది, రాబోయే రెండేళ్లలో దాని ఉత్పత్తి సామర్థ్యాన్ని సంవత్సరానికి 13.2 మిలియన్ చదరపు మీటర్లకు పెంచాలని ప్రణాళికలు వేస్తున్నారు. ప్రజలు మరియు పరిశ్రమ పై ప్రభావం హైదరాబాద్ లో కొత్తగా ప్రారంభించబడిన సింపోలో డిస్పే సెంటర్ నిర్మాణ, ఇంటీరియర్ డిజైన్ పరిశ్రమలలోని వినియోగదారులకు మరియు నిపుణులకు గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుంది.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వ నాయకుడు బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారం లక్ష్యంగా పనిచేయాలి

–మొదటిపేజీ తరువాయి

అంబెద్కర్ నిజమైన వారసులు మద్యానికి బానిస కారని,ప్రజలు మద్యానికి దూరంగా ఉండాలని అన్నారు. అంబేద్కర్ వల్లే బాగా చదువుకొని బలహీన వర్గాల ప్రజలు ఆయన లాగా సూటు బూటు వేసుకొని తిరగాలని చెప్పారు.ఏ వసతులు లేని దేశాలు అభివృద్ధి చెందాయని, కానీ మన దేశంలో సారవంతమైన నేలలు, భూమి,ఉక్కు కండరాలు కలిగిన యువత ఉన్న దేశం అభివృద్ధి చెడలేకపోతుంది. దానికి ముఖ్య కారణం కులమే అన్నారు.ప్రతి ఒక్కరు కులం వదిలేస్తే అభివృద్ధి సాధించవచ్చునన్నారు. దేశంలో కుల అహకారంతో హత్యలు నిత్యం జరుగుతున్నాయని, కులం లేకుండా అసలు హత్యలే ఉండవని తెలిపారు. తనకు ఇంటి పేరు ఉండదని,ఎందుకంటే కులం పేరు పెట్టుకుంటే మా కులం వ్యక్తి,మా ఆయన అంటూ వేరు చేస్తారన్నారు. కుల పిచ్చి ఉండొద్దని,ఎయిడ్స్ కంటే ప్రమాదకరం కులమన్నారు.బాబా సాహెబ్ అంబెద్కర్ బ్రాహ్మణ అమ్మాయిని పెళ్లి చేసుకున్నారు. బ్రాహ్మణు ల పిల్లలను జ్యోతిరావు పూలే సాదుకున్నారని అన్నారు. కులం పునాదుల పై జాతిని, నీతిని నిర్మించలేరని డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ చెప్పారన్నారు.



మనుషులందరు సమానమే అంటూ జీవించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు సదానంద రెడ్డి, ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీందర్,బీజేపీ నియోజక వర్గ ఇంచార్జీ నవీన్ కుమార్,దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ, కెవిపిఎస్ నాయకులు మహిపాల్,దళిత సంఘాల నాయకులు మల్లేశం, దానయ్య, విజయేందర్, బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు విజయేందర్ గౌడ్, మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ ముదిరాజ్, గ్రామస్తులు సుధగళ్ల వెంకటేష్, ఆర్ .వెంకటేష్, ఆర్ సురేష్, బి.కుమార్, సహదేవ్, జె నర్సిం హులు, యాదగిరి,రాందాస్, తదితరులు ఉన్నారు.

## శిక్షణ పొందిన మహిళా డ్రైవర్లకు లైసెన్స్ లు ఇప్పించాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- నమో డ్రోన్లను వ్యవసాయ కార్యక్రమాలకు వినియోగించాలి
- ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై సమీక్ష
- జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో కలెక్టర్ సమీక్ష

సంగారెడ్డి ,మార్చ్ 11, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ పొందిన 33 మంది మహిళా డ్రైవర్లకు వెంటనే ఆర్టిఏ ద్వారా డ్రైవింగ్ లైసెన్సులు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా అధికారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఇటీవల గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ పొందిన మహిళ డ్రైవర్లకు ఆర్టిఏ ద్వారా లైసెన్స్ లుప్పించడంతోపాటు ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా రాయితీ రుణాలతో కార్లు కొనుగోలు చేసేలా చూడాలని కొనుగోలు చేసిన కార్లను కార్పోరేట్ కంపెనీలలో అద్దె ప్రాతి పదికన ఏర్పాటు చేసి మహిళా డ్రైవర్లకు స్థిర ఆదాయం ప్రతి నెల వచ్చేలా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణం కోసం సిమెంట్ ఇటుకల తయారీ, నిర్మించడానికి శిక్షణ పొందిన 115 మంది మహిళలతో 50 మందికి మౌలిక వసతుల కల్పన కోసం సిమెంట్ ఇటుకల తయారీ మిషన్లు, ఇతర సామాగ్రిని సమకూర్చుకొని ఇటుకల తయారీ యూనిట్లు ఏర్పాటు చేసి గృహ నిర్మాణ శాఖ పిడితో అనుష అందానం చేయాలని అధికారుల కు సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో చేపడుతున్న



క్యాంటీన్ల నిర్వహణపై ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్ష జరిపారు జిల్లా మహిళా సమాఖ్య ద్వారా చేపడుతున్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పెట్రోల్ బంకులు మార్చి 31లోగా ప్రారంభించేలా చర్యలు చేపట్టాల న్నారు. జిల్లా మహిళా సమాఖ్య కమర్షియల్ కాంప్లెక్స్ లో షాపుల అలాట్మెంట్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రోన్ డిడిఐలకు వ్యవసాయ సంబంధిత కార్యక్రమాల అమలుకు 50 మంది మహిళలకు శిక్షణ కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ గ్రామీణ అభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చే కార్యక్రమం మార్చి 18వ తేదీ లోగా 100% పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ అదనపు పీడీలు జంగారెడ్డి,మెప్మా పీడీ బాలరాజ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్ల అధికారులు పీడీ హౌసింగ్ రవాణాశాఖ అధికారులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాల నియంత్రణే లక్ష్యం ఏ.ఎన్.ఎంలు శ్రద్ధతో పనిచేయాలని

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి), 11 మార్చి-2025

జిల్లాలో మాతా శిశు మరణాల నియంత్రణే లక్ష్యంగా ఏ.ఎన్.ఎంలు పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.మంగళవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఏఎన్ఎంలతో జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో మాతాశిశు మరణాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నా మని తెలిపారు. గర్భం దాల్చిన మహిళలు పీహెచ్‌సీ, ప్రభుత్వ ఆసుపత్రులలో వివరాలు నమోదు చేసుకుని మందులు, పౌష్టికాహారం తీసు కునేలా చర్యలు తీసుకోవాలన్నారు. రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం, సీ సెక్షన్, కామెర్లు, క్షయ, పిండం ఎదుగు దలకు ముందు రక్తస్రావం తదితర వాటిపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాతీయ ఆరోగ్యమిషన్ ద్వారా శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇకపై జిల్లాలో ఎలాంటి మాతా శిశు మరణాలు సంభవించకుండా చూడాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని ప్రభుత్వ వైద్యులు, ఎ యన్.యం ఆశా కార్యకర్తలు సవాలుగా తీసుకోవాలని తెలిపారు. ఆయా ప్రాథమిక



ఆరోగ్య కేంద్రాలు, గ్రామాల పరిధిలో ఒక్క మాతా శిశు మరణం సంభవించ కూడదన్న లక్ష్యంతో పనిచేస్తే మాత శిశు మరణాలు తగ్గి పోతాయన్నారు. గత 03 నెలలతో పోలిస్తే జిల్లాలో మాత, శిశు మరణా ల సంఖ్య తగ్గిందని, ఇందుకు గాను జిల్లా కలెక్టర్ వైద్య అధికారులు, ఆశ కార్యకర్తలను అభినందిస్తూ మాత శిశు మరణాలు లేని జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చి దిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిప్యూడి ఎంహెచ్వో తూప్రాన్ జ్ఞానేశ్వర్ ,డాక్టర్ నవీన్, వెటర్నరీ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సృజన, డాక్టర్ రోహిణి, సంబంధిత ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# నత్త నడకన విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ముందుకు సాధన సబ్ స్టేషన్ పనులు

**– కొండాపూర్ పారిశ్రామికవాడలో నూతనంగా నిర్మాణం చేస్తున్న సబ్ స్టేషన్ పనులు జాప్యం గా జరుగుతున్నాయి**

మనోహరాబాద్,మార్చ్ 11( ప్రజా జ్యోతి)

మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ టి జి ఐ ఐ సి పారిశ్రామికవాడలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు నత్తనడకన నడుస్తున్నాయి. గత ప్రభుత్వంలో పారిశ్రామిక వేత్తలకు కొండాపూర్ గ్రామ శివారులో ప్రభుత్వ భూములను పరిశ్రమల కోసం ఏర్పాటు చేసింది. ఐదు సంవత్సరాలుగా ఏర్పాటు చేయని సబ్ స్టేషన్ ఇప్పుడు మొదలు పెట్టుకోవడంతో అప్పటినుండి పారిశ్రామిక వేత్తలకు తప్పని తిప్పలు సబ్ స్టేషన్ పూర్తయ్యేంతవరకు తప్పవా మా బాధలు అన్నట్లుగా పారిశ్రామికవేత్తలు దిగులు చెందుతున్నారు. ఓ పక్క ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేయాలని చెబుతూ మరోపక్క విద్యుత్ లేకపోవడంతో పారిశ్రామికవేత్తల్లో గుబులు మొదలైంది వచ్చే సబ్సిడీ ప్రభుత్వం ఏ రకంగా ఇస్తుందో తెలియని అయోమయంలో ఉన్నారు. రెండు సంవత్సరాలలోపు పరిశ్రమలు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిన పరిశ్రమ పనులు ముందుకు సాగకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం ఎక్కువగా కనిపిస్తూ దీంతోపాటు సబ్ స్టేషన్ నిర్మాణం చేస్తున్న




కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ముందుకు సాగలేక పోతున్నామని కొండాపూర్ పారిశ్రామిక వాడ పారిశ్రామికవేత్తలు వాపోతున్నారు.

సివిల్ విద్యుత్ ఏఈ ని వివరణ :

కొండాపూర్ టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలో నూతనంగా నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ టి జి ఐ సి వారి టెండర్ ప్రకారమే నిర్మాణం జరుగుతుంది. విద్యుత్ సబ్‌స్టేషన్కు సంబంధించి సివిల్ వర్క్ మాత్రమే మా బాధ్యత అని సివిల్ విద్యుత్ ఏఈ శ్రీకాంత్ తెలిపారు. టి జి ఐ ఐ సి వారి నిర్లక్ష్యంతోనే పనులు ఆలస్యం అవుతున్నాయని సివిల్ విద్యుత్ ఏఈ శ్రీకాంత్ వివరణ ఇచ్చారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ నా వంతు సహకారం ఉంటుంది

**– సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

**– జీవన జ్యోతిర్లింగం ఆలయానికి 1,50,003 విరాళం**

ప్రజాజ్యోతి/పటాన్ చెరు

జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగం ఆలయానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి రూ. 1,50,003 విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా భక్తుల మనశాంతికి దోహదపడతాయని అన్నారు. ఇలాంటి పవిత్రమైన ఆలయ నిర్మాణానికి సహాయం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడు తనవంతు సహకారం ఉంటుందని అన్నారు. శివుని కృపతో నియోజక వర్గ ప్రజలు సుభిక్షంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోజిరెడ్డి,



రాజిరెడ్డి, మహేందర్ గౌడ్ ,రాజేందర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, బుక్క శ్రీకాంత్, మందరమేష్, రాజు గౌడ్, నీలం రాము, ఫణి, ప్రభు మరియుఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలుగా రమేశ్వరమ్మ




గద్వాల( ప్రజా జ్యోతి) మర్చి 11:

జోగులాంబ గద్వాల జిల్లా దళిత జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా గద్వాల మాజీ మార్కెట్ చైర్మన్ రమేశ్వరమ్మ కుర్మన్న ను, నియమించినట్లు దళిత జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర వ్యవస్థపాక అధ్యక్షుడు కాశపోగు జాన్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గంజిపేట కాలనిలో ఆమె నివాసంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, చిత్రపటాన్ని అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం రమేశ్వరమ్మ కుర్మన్న మాట్లాడు తూ దళిత జర్నలిస్ట్ ఫోరంలో తనకు బాధ్యతలు అప్పగిం చడం సంతోషంగా ఉందన్నారు. సంఘానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర సలహాదారుడు రంజిత్ కుమార్, నాయకులు కుర్మన్న, దళిత జర్నలిస్ట్ ఫోరమ్ సభ్యుడు రజనీకాంత్, మన్నాపురం రాముడు, తిరుమలేష్, విజయ్ భాస్కర్, తుమ్మలచెర్వు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మలో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి



నాగర్ కర్నూల్ మార్చ్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి )

గత వారం రోజుల క్రితం సింగల్ విండో వైస్ చైర్మన్ చిలుక రాందేవ్ రెడ్డి తల్లి గారైన చిలుక సరోజనమ్మ అనారోగ్యం కారణం వలన మృతి చెందిన విషయం విధితమే. మంగళవారం మండల పరిధిలో అప్పాజీపల్లి గ్రామంలో దశ దిన కార్యక్రమము లో మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా మాజీ మున్సి పాల్ వైస్ చైర్మన్ కొడ్గల్ యాదయ్య, ప్రనిల్ చందర్,శ్రీకాంత్, మాజీ సర్పంచ్ మురళీధర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయానికి 51,000 విరాళం అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య



నందిగామ, మార్చ్ 11(ప్రజాజ్యోతి):

మండలంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య రూ. 51,000 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు హాజరయ్యారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా విరాళం అందజేస్తున్నట్లు అందే బాబయ్య తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు విరాళాలు అవసరమని, అందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దైవ సేవయే మానవ సేవ" అనే తత్వంతో ఆలయ అభివృద్ధికి సహకరించడం గర్వంగా భావిస్తున్నానని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు బాబయ్య సేవా స్ఫూర్తిని ప్రశంసించారు. అలాగే, బీజేపీ నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు ఇతర బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి'... ఎంపీడీవో రమేష్ బాబు



కల్హే ర్. 11.మార్చ్. ప్రజా జ్యోతి.

సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కల్హేర్‌లో ఉపాధి హామీ పథకం కింద పనులను సద్వి నియోగం చేసుకోవాలని కల్హేర్ ఎంపీడీవో రమేష్ బాబు ఉపాధి హామీ కూలీలను కోరారు. మంగళవారం కల్హేర్ గ్రామ శివారులో ఉపాధి హామీ ద్వారా నీటి గుంతలు తవ్వకం పనులను పరిశీలించారు. పని ప్రదేశంలో వ్యవసాయ కూలీలకు వడదెబ్బ వలన జాగ్రత్తలు మరియు చికిత్స విధానము అందు బాటులో ఉంచాలని వారికి అందుబాటులో తాగిన ఎరు ఉంచగలరని ఉపాధి హామీ కూలీలపనులు చేసే విధానం, కొలతల గురించి కూలీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు గుమ్మడి రఘువీర్ క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# స్కూటీ ఢీ కొని వ్యక్తి మృతి

శామీర్ పేట్, మార్చి 11,(ప్రజాజ్యోతి)



స్కూటీ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుర్కపల్లి గ్రామానికి చెందిన బూస బాలయ్య (60), తాను టీ తాగేందుకు రాజీవ్ రహదారి రోడ్డు దాటుతుండగా, హైదరాబాద్ నుండి సిద్దిపేట్ వైపు అతి వేగంగా వస్తున్న స్కూటీ టీఎస్ 08 GJ 2377 గల ద్విచక్ర వాహనం బూస బాలయ్య ను బలంగా ఢీ కొట్టింది. తలకు బలమైన గాయ మవ్వడంతో స్థానికులు సమీపంలోని ఆర్వీఎమ్ ఆసుపత్రికి తరలించ గా చికిత్స పొందుతూ బాలయ్య మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. స్కూటీ నడిపిస్తున్న వ్యక్తి ముఖానికి రక్తగాయాలు కావడంతో అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసుకున్న జీనోమ్ వ్యాలీ పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

## మునిసిపల్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గుంటూరు పట్టాభిపురం మునిసిపల్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఇటీవల హైదరాబాద్లో చాలా ఘనంగా జరిగింది. 19 64-75 మధ్య చదివిన విద్యార్థులు చాలా మంది. ఈ సమా వేశానికి విచ్చేశారు. చాలా మంది 50సం తరువాత కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలు, చేసిన అల్లరి పనులు గుర్తుకు తెచ్చుకొని అందరూ తమతమ అనుభావాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉదేశ్యం పాత విద్యార్థులందరూ మళ్ళీ కలవడం తోపాటు స్కూల్ మూలస్తంభాలుగా నిలిచిన ఉపాధ్యాయు లందరి పక్షాన కార్య క్రమానికి విచ్చేసిన రాఘవేంద్రరావు మాస్టర్ గారికి, స్వరాజ్య లక్ష్మి మేడమ్కి, విద్యార్థులందరి తరపున ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ సమావేశం జరగడానికి ముఖ్యకారకులు రఘు కుమార్ అలాగే సహకరించిన పతంజలి, నరహరి రావు, సంధ్యశ్రీ, వరలక్ష్మి, అపర్ణల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కలెక్టర్ నేతృత్వంలో ఎంఆర్ఎఫ్ యాజమాన్యం ట్రైనీ కార్మికుల మధ్య చర్చలు

- ట్రెయిని కార్మికులకు కాంట్రాక్టు కార్మికులుగా తీసుకోవడానికి అంగీకరించిన యాజమాన్యం
- గ్రాట్యూటీ చట్టం ప్రకారం గ్రాట్యూటీ దబ్బులు చెల్లించాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి, మార్చి 11, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

జిల్లాలోని సదాశివపేట లోగల ఎంఆర్ఎఫ్ కంపెనీ యాజమాన్యం కంపెనీలో పనిచేస్తుంది ట్రెయిని కార్మికుల మధ్య తలెత్తిన వివాదం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జోక్యంతో జరిగిన చర్చల్లో ఒక కొలిక్కి వచ్చాయి. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తన కార్యాలయంలో ఎంఆర్ఎఫ్ ట్రెయిని కార్మికులు, కంపెనీ యజమాన్యంతో నిన్న సోమవారం సాయంత్రం చర్చలు జరిపారు. ట్రైనీ కార్మికుల తమ ఇష్టా పూర్వకంగా కంపెనీలో పనిచేయదలుచుకుంటే వారిని కాంట్రాక్ట్ కార్మికులుగా తీసుకోవడానికి కంపెనీ యాజమాన్యం అంగీకరించింది. సమాన పనికి సమాన వేతనం చట్టం ప్రకారం ప్రకారం తమకు రావాల్సిన బకాయిలు ఇప్పించాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. వారి పనితీరు అర్హతలను బట్టి వారికి వేతనం రూపం 18 వేల నుండి రూ. 24 వేల వరకు ఇవ్వడానికి కంపెనీ యజమాన్యం అంగీకరించింది. కాంట్రాక్టు కార్మికులుగా 10 సంవత్సరాలకు పైగా పనిచేసిన ట్రైనీ కార్మికులకు గతంలో యాజమాన్యం ఇచ్చిన హామీ మేరకు గ్రాట్యూటీ చట్టం ప్రకారం గ్రాట్యూటీ దబ్బులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాలు యాజమాన్యం జారి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప కార్మిక కమీషనర్ రవీందర్ రెడ్డి, కార్మిక సంఘం ప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

# దేవుని సేవలో ప్రజలు... కబ్జాలో అధికార పార్టీ నాయకులు



- కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా..!

వికారాబాద్ ప్రతినిధి, మార్చి10(ప్రజా జ్యోతి):

వికారాబాద్ జిల్లా కేంద్రంలో కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అవుతుంది. ప్రభుత్వ భూములు కన్పిస్తే చాలు అధికార పార్టీ నాయకులు గుద్దల వలే వాలి కబ్జాలకు పాలుపడుతున్నారు. వికారా బాద్ కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో, మెయిన్ రోడ్ కు అనుకోని ఉన్న ప్రభుత్వ భూమి పై ఎన్నో రోజులుగా కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. వికారాబాద్ జిల్లా కేంద్రం ఎన్నెపల్లి లోని సర్వే నంబర్ 88లో 30 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. భూమి మెయిన్ రోడ్‌కు ఉండటంతో, కమర్షియల్‌గా అనుకూలంగా ఉండటంతో అధికార పార్టీ నాయకుల కన్ను పడింది. గతంలోనే ఈ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించగా రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. తాజాగా ఎల్లమ్మ తోటలో గుడి పునర్నిర్మాణం పెద్ద ఎత్తున్న జాతర చేపడుతూ... మరో వైపు కబ్జా పర్వం కొనసాగిస్తున్నారు. ఒక వైపు పూజల పేరుతో దేవుని ప్రార్థిస్తూ, మరో వైపు ప్రభుత్వ భూమి స్వాహా చేసేందుకు చూస్తున్నారని స్థానిక ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అక్రమణలు అడ్డుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజలు పట్టణ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై వికారాబాద్ తహశీల్దార్ లక్ష్మీ నారాయణను వివరణ కోరగా ప్రభుత్వ భూమి కబ్జా విషయం తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వ భూమా, పట్టా భూమా అని నిర్ధారణ చేయడానికి ఏ. డి సర్వేకు రాశామని చెప్పారు.



# పరిగి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

**– ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ప్రధాన లక్ష్యం**

**– ఇందిరమ్మ కమిటీ సభ్యులే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు**

**–ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి**



పరిగి, మార్చి 11 (ప్రజాజ్యోతి): పరిగి పట్టణంలోని మినీ స్టేడియం గ్రౌండ్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన పరిగి నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ కమిటీల సమీక్ష సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీ సభ్యుల ద్వారానే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక చేసి మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు అందరూ గ్రామాల్లో పేదరికంలో ఉన్నటువంటి వారిని గుర్తించి మొదటి ప్రాధాన్య తగా ఇందిరమ్మ ఇల్లు వచ్చేట్టు ఎంపిక చేయాలని తెలిపారు. త్వరలో రేషన్దుకాణాల్లో సన్న బియ్యం ఇవ్వబోతున్నామని అర్హులు అయిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ కమిటీల సభ్యులు రేషన్ కార్డుల లబ్ధిదారులను మీరు ఎవరన్నా లేకపోతే వారిని మంజూరు చేయించే భాధ్యత తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులే కాంగ్రెస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్నారని, ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకోవాల్సిన భాధ్యత మీ పైన ఉంది అని తెలిపారు. అదేవిధంగా పరిగి పట్టణం లో కొత్తకుంట చెరువు పునరుద్దరణకు 29 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేయడం జరిగింది అని తెలిపారు. రూపాయిలు 120 కోట్లతో పరిగి వికారాబాద్ వరకు 4 లేన్ల రోడ్డు నిర్మాణానికి, 120 కోట్లతో పరిగి షాద్నగర్ నాలుగు లేన్ల రోడ్ల రహదారి నిమానానికి, 100 కోట్ల రూపాయలతో గడిసింగా పూర్ రంగారెడ్డి పల్లి డబల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా పేదలకు న్యాయం చేయాలని వాడల్లో మౌలిక సదుపాయాలులోన్ల మంజూరు, చేస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పెట్టుకొని మహిళా సంగాలను బలపరుస్తూ అలాగే వారికి ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా సబ్సిడీ క్రింద అనేక పథకాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పరిగి సమగ్ర అభివృద్ధి కోసం రేపటి నుండి ప్రారంభం కాబోయే బడ్జెట్ సమావేశంలో సాగునీటి కోసం కొందుర్గు పరిగి లక్ష్మీదేవి పల్లి ప్రాజక్టు నిర్మాణం కోసం నిధులు ప్రభుత్వం కేటాయిస్తుందని తెలిపారు. దీనితోపాటు పరిగి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం వివిధ గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , శాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు అందచేశారు. అదేవిధంగా అన్ని శాఖల అధికారులు ఆయా శాఖల్లో ఉన్నా పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్ కుమార్, డిఆర్డిఏ పీడీ, మార్కెట్,చైర్మన్ లు పిఏసియస్ చైర్మన్లు, తహిసిల్దార్, ఎంపిడిఒ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం 20 సంవత్సరాల తర్వాత కలిసిన స్నేహితులు



మోమిన్ పేట్ మార్చి 11 (ప్రజా జ్యోతి ) ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని విద్యార్థులు ఉపాధ్యాయులు తెలిపారు. 20 సంవత్స రాల కిందట 2003..04 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం మండల పరిధిలోని ఎంకతల జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో చిన్నతనములో ఉన్న తీపి జ్ఞాపకాలను ఇప్పటికి గుర్తుండి పోతాయని అన్నారు. నేను కూడా ఈ విద్యార్థులకు చదువు ఉంటే ఎక్కడికైనా చేరుకోవచ్చని ఉపాధ్యాయులు అన్నారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వాళ్లందరూ వచ్చి ఒకరికొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. విద్యార్థి విద్యార్థినీలు ఉపాధ్యా యులు ఉపాధ్యాయులు చిన్నప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ వారి వారి ఉపన్యాసాలను అందరితో పంచుకున్నారు. సుమారు 70 మంది విద్యార్థులు కలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులుపూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**– నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**– ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



కల్వకుర్తి, మార్చ్ 11 (ప్రజా జ్యోతి) ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ క్యాంప్ ఆఫీసులో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతి యువకులు ఈనెల 25వ తారీకు నాడు నిర్వహించబోతున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. నియోజకవర్గ పరిధిలోని ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఐ క్యాంపు మెగా జాబ్ మేళా విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ మంచినీటి శుద్ధి కేంద్రాలు దేవాలయాల అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తున్నానని వారు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాకు 50కి పైగా కంపెనీలతో 5000వేల ఉద్యోగాల రూపకల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వారు తెలిపారు. యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొంది ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అనిల్ గౌడ్, శ్రీపతి, బాలరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఆర్ నిధులతో అదనపు గదుల నిర్మాణం



ప్రజాజ్యోతి/పటాన్ చెరు ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను మెరుగుపర్చేందుకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) నిధులను వినియోగిస్తూ జిన్నారం మండల కేంద్రంలో పాఠశాల లో అదనపు గదుల నిర్మాణం కోసం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ కలిసి న్యూ లాండ్ పరిశ్రమ ప్రతి నిధులు శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, పాఠశాల ల్లో తరగతి గదుల కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు శారద, రవికుమార్, ఆలయ ధర్మకర్త కోటేష్ గౌడ్, కోర బోయిన నరేష్, శంకరయ్య, నరేష్ గౌడ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17న మూడు దేవాల భూములను కౌలుకు వేలం

**– ఈ వో వి నరేందర్**

మోమిన్ పేట్ మార్చి 11 (ప్రజా జ్యోతి ) మోమిన్ పేట్ మండల పరిధిలోని శ్రీ బాలాజీ దేవాలయం శ్రీ మాణిక్ ప్రభుదేవాలయం శ్రీ వి ర లేశ్వరదేవాలయం భూములను కౌలుకు వేలం వేయనున్నట్లు ఈ వో వి నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములను కౌలుకు వేసుకునేందుకు ఈనెల 17వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు శ్రీ మాణిక్ ప్రభు దేవాలయం వద్ద వేలం వెయ్యను న్నట్లు తెలిపారు ఆసక్తి గలవారు. రూ. 3000 డిపాజిట్ చేసి ఈ వేలంలో పాల్గొన గలరని ఆయన కోరారు.

## అంగరంగ వైభ వంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి లోక కళ్యాణం



మోమిన్ పేట్ మార్చి 11 ప్రజా జ్యోతి హరినామ గోవిందస్మరణతో వెల్చల్ పులి లొంక శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం మార్మోగింది మంగళవారం మండల పరిధిలోని వెల్చల్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గ్రామంలో స్వామివారిని పల్లకిలో ఊరేగించి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి భాజా బజంత్రీల మధ్య బ్రాహ్మణులచే వేద మంత్రోచ్ఛరణతో హరినామ గోవిందా నామస్మరణతో ముత్యాల తలంబ్రాలతో స్వామి వారి కళ్యాణం నిర్వహించారు భక్తులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కృపకు పాత్రు లై నారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు

## దొంగలను పట్టుకోవాల్సిన పోలీసులు హిందు సంఘాల నాయకులను అరెస్టు చేయడం ఏమిటి...

**– ఇది సనాతన ధర్మంపై దాడి – మాధవరం కాంతారావు**



**కూకట్ పల్లి, మార్చి 11 (ప్రజా జ్యోతి) :**
జీడిమెట్ల పరిధిలోని గాంధీ నగర్‌లోని రామలింగేశ్వర శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం తెల్లవారుజామున చోటు జరిగింది. పాదరక్షలతో ఆలయంలోకి ప్రవేశించి స్వామివారి కలంకరించిన ఆభరణాలను దోచుకెళ్ళారు. సంఘటన స్థలానికి చేరుకున్న పలు హిందూ సంఘాల నాయకులను సోమవారం కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. హిందూ సంఘాల నాయకుల అరెస్టును భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ జీడిమెట్ల పరిధిలోని శివాలయంలో స్వామి వారి ఆభరణాలను చోరి జరగడం దారుణమని అన్నారు. ఆలయంలోకి చెప్పులతో ప్రవేశించడం హిందూ మనోభావాలను దెబ్బ తీసే ప్రయత్నమేనని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూ దేవాలయాల పై, హిందువుల పై, సనాతన ధర్మంపై దాడులు ఎక్కువైయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగలను పట్టు కోవాల్సిన పోలీసులు హిందు సంఘాల నాయకులను అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే హిందూ నాయకులను విడుదల చేసి దుండగులను శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సనాతన ధర్మంపై జరుగుతున్న ఈ దాడులను హిందులందరూ ఛత్రపతి శివాజీ, శంభాజీ మహారాజు స్ఫూర్తితో ఖండించాలని ఈ సందర్భంగా కాంతారావు పిలుపునిచ్చారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**– కొలుకుల శశికళ జగన్**



**కుత్బుల్లాపూర్ మార్చ్ 11(ప్రజా జ్యోతి)**
మహిళలు రాజకీయంగా ,ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కొలుకుల శశికళ జగన్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి లోని కన్యక పరమేశ్వరి ఆలయంలోని కమిటీ హాల్‌లో స్థానిక మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను ఆమె సన్మానించారు. అనంతరం కొలుకుల శశికళ జగన్ మాట్లాడుతూ పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాలలో పోటీపడాలన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు అన్ని రంగాలలో రాణించడానికి ప్రోత్సహి ంచింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీదేవి. ఇండియన్ బ్యాంక్ మేనేజర్. ఉషారాణి. టీజీ బ్యాంక్. రఘునందన్ రావు. హరిప్రియ. కిషోర్ కుమార్. డివిజన్. మహిళ నాయకురాలు. వరమ్మ. సువర్ణ. కొలుకుల జ్యోతి. శాంతి హైమావతి.. పద్మ. మంజుల. శోభారాణి. ఝాన్సీ. మాధవి. సుజాత.లక్ష్మి. జ్యోతి. తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి సహాయం దాతల సహకారంతో మూడు నెలలకు సరిపడా కిరాణం సరుకులు

**– 15,500 నగదు అందించిన మానవసేవయే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ బిఅర్ కే న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు**

**– ఆంధ్రప్రభ రిపోర్టర్ దామ లక్ష్మీనారాయణ పూర్వ స్నేహితుల సహకారంతో 48000 సహాయం అందజేత**



**గద్వాల( ప్రజాజ్యోతి) మర్చి 11:**
మానవసేవే మాధవసేవ జోగులాంబ గద్వాల జిల్లా బిఅర్ కే న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు ఆధ్వర్యంలోఎవరికైనా కష్టంవచ్చిందని తెలిసిన వెంటనే మేము ఉన్నాము అండగా అనట్టు వెనువెంటనే తను సొంతంగా ఏర్పాటు చేసుకున్న మానవసేవే మాధవసేవ గ్రూప్ నుంచి మరియు సోషల్ మీడియా తరపున ఆపద వచ్చిన ఆకుటుంబానికి సంబంధించినసమాచారాన్ని తెలియపరుస్తూ జిల్లాలో ఉన్న ఎవరికి ఏ ఇబ్బంది కలిగిన ఈ గ్రూపులో తమ కష్టాలను, ఇబ్బందులను తెలియపరిస్తే వెంటనే స్పందిస్తూ తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తూ రావడం జరుగుతుందని దాతల సహకారంతో ఆయా కుటుంబాలకు ఏర్పడిన ఇబ్బందులను తీర్చుటకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ ఇప్పటికే దాదాపుగా 10 కుటుంబాలను హక్కున చేర్చుకొని వారికి దాతలు అందించినటువంటి ఆర్థిక సహాయం అందిస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపుతూ ముందుకు వెళుతున్నానని.ఇదే సందర్భంలో జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్లు మండలం,చర్ల గార్లపాడు గ్రామానికి చెందిన భార్యా భర్త రెండు నెలల్లోనే ఆర్థిక ఇబ్బందుల కారణంగా అకాల మరణం చెందడం, మరియు మానసిక ఒత్తిడికి లోనై ధైర్యం చెప్పేవారు లేక ఇతరులను సహాయము కోరలేక పురుగుల మందు తాగి తేది 28:02:2025న పురుగుల మందు సేవించి చనిపోవడం జరిగింది. దీంతో వారికి ఉన్న ముగ్గురు పిల్లలు దిక్కుతోచనే పరిస్థితిలో అనాధలుగా మిగిలిపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బిఆర్ కె న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు తనవంతుగా సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకునీ దీంతో తను ఏర్పాటు చేసుకున్న గ్రూపులో ఈ విషయాన్ని తెలియపరి ఇందుకు దాతలు కూడా తమవంతుగా సహకారం అందించారు. దాతల సహకారంతో మూడు నెలలకు సరిపడ నిత్యవసరవస్తువులు అలాగే 15,500 రూపాయలు దాతల సహకారంతో అందించిన ఆర్థిక సాయం ఆ కుటుంబానికి అందించడం జరిగిందన్నారు. దాతలు అందించిన ఇంటికి సరిపడా సరుకులు దాతలు అందించిన ఆర్థిక సహాయాన్ని మంగళవారం రోజు ఉదయం మల్దకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామంలోని వారి స్వగృహం దగ్గర పెద్దల సమక్షంలో కుటుంబానికి అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రిపోర్టర్ రామాంజనేయులు, మల్దకల్ మండలం ఆంధ్రప్రభ రిపోర్టర్ దామ లక్ష్మీనారాయణ,ఆర్థిక సహాయం అందించిన దాత ఫోటోగ్రాఫర్ శేఖర్, బాల రంగడు తదితరులు ఉన్నారు.మరియ తల్లిదండ్రులు చనిపోవడంతో అనాధలుగా మిగిలిన ముగ్గురు చిన్నారులకు మల్దకల్ మండల కేంద్రానికి చెందిన ఆంధ్రప్రభ రిపోర్టర్ దామ లక్ష్మీనారాయణ పూర్వపు విద్యార్థుల అందరి సహకారంతో 48,000/- రూపాయలను ఆ కుటుంబానికి అందించినట్లు మల్దకల్ ఆంధ్రప్రభ రిపోర్టర్ ధామ లక్ష్మీనారాయణ మానవసేవయే మాధవసేవ గ్రూప్ ద్వారా తెలియపరచడం జరిగింది.

## విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ స్కూల్ నందు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మర్చి 11:**
అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్లో 10 వ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడుకోలు సమావేశం ఏర్పాటు చేసిన అంతరం పాఠశాల డైరెక్టర్ మరియు చైర్మన్ మాట్లాడుతూ మీరు ఉదయాన్నే నిద్రలేచే అలవాటును అలవర్చుకోవాలి. చరవాణిలకు దూరంగా ఉండాలి. తల్లిదండ్రులను గురువులను మరియు పెద్దలను గౌరవించాలి ఆపై చదువులను ఇష్టంతో చదవాలి పునాది బలంగా ఉంటేనే నిర్మాణం అధిక బలంగా ఉండబోతుంది. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటేనే మీకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. స్నేహభావంతో బంధుత్వాలతో కలిసిమెలిసి ఉండడం వల్ల కలిగే లాభాలు అధికం. సమయం దొరికినప్పుడు తల్లిదండ్రులతో సొంత వ్యవసాయ పొలాలకు వెళ్ళండి పని భారం ఏంటో తెలుస్తుంది.క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్లినప్పుడే ఎప్పుడైనా పుస్తకాల పురుగు అవుతారు,సమయం దొరికినప్పుడు పుస్తకాలతో కుస్తీ పట్టాలి సమయాన్ని వృధా చేసుకోవడం వల్ల ఉజ్వల భవిష్యత్తు కోల్పోతారని విద్యార్థులకు సూచనలు చేశారు. మన పాఠశాల గురువులందరూ మంచి బోధన అందించి ఉన్నతమైన స్థానంలో ఉంచడం కొరకు వారి పడిన శ్రమ వర్ణనాతితం గురువుల స్థానం ఎప్పుడూ గొప్పదే అంటూ కొనియాడారు. పదవ తరగతి విద్యాభ్యాసం అయిపోయి పై చదువులో కూడా చురుకుగా చదవాలి అంటూ హితబోధ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ నందిని కేని, ఉపాధ్యాయ బృందం వెంకటేష్, శ్వేత, సతీష్ కుమార్, సోమనాథ్, మహమ్మద్ రఫీ, నాగార్జున, అలిపిర, ఏనాథ్, సుమలత, హరిత, వర్గీస్,కిరణ్ కుమార్, అనిల్, పార్ధసారథి, శ్రావణి, రూప, బాలకృష్ణ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలతరంగ్ ప్రి అండ్ ప్రైమరీ పాఠశాలలో ఘనంగా జరిగిన 12వ వార్షికోత్సవ సంబరాలు



**కూకట్ పల్లి, మార్చి 11 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ పరిధిలోని ఆంజనేయ నగర్ లోని బాలతరంగ్ ప్రి అండ్ ప్రైమరీ పాఠశాలలో 12వ వార్షికోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు తమ సంస్కృతిక కార్యక్రమాలతో ఆహుతులను స్థానికులు ఆకర్షించారు. ఈ మేరకు యూకేజీ విద్యార్థులు స్థాత కోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలోనికి ముఖ్య అతిథులుగా డాక్టర్ శంకరమంచి శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.కె నూర్జహాన్, కాలనీ కమిటీ మెంబర్ మున్నా కృష్ణమూర్తి, సత్యనారాయణ, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై హింసను నిలువరిద్దాం.. వారిని ఎదగనిద్దాం.. ప్రోత్సహిద్దాం.. హక్కులను కాపాడుదాం.. రక్షణగా నిలబడుదాం

**– టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం**

**– మానసికంగా పరిపూర్ణ ఆరోగ్యాంగా ఉండడం ద్వారా కోరుకున్న రంగంలో చక్కటి అభివృద్ధి సాధించవచ్చు**

**– కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం**



**కూకట్ పల్లి, మార్చి 11 (ప్రజా జ్యోతి) :** మహిళల పై ఇంచను నిర్వహిస్తూ వారిని ప్రోత్సహిద్దామని టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఖైత్లాపూర్ లోని చీర్స్ ఫౌండేషన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం, కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం పాల్గొని కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం పిల్లలకి అన్న ప్రసాద వితరణ చేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలది సమాన పాత్ర ఉంటుంది అని చెప్పిన కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమైనదన్నారు. "శక్తి స్వరూపిణి స్త్రీ బహుకృత రూపిణి స్త్రీ బహుముఖ ప్రజ్ఞాశాలి స్త్రీ మానవ సృష్టికి మూలకారిణి స్త్రీ అని అన్నారు. తల్లిగా తోబుట్టువుగా భార్యగా బిడ్డగా భిన్నరూపాలలో స్త్రీమూర్తి అందిస్తున్న సేవలు వెల కట్టలేనివి అని తెలిపారు. మహిళామణి లేని ఇల్లు దీపం లేని కోవెల వంటిదని తెలియజేశారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెప్పుకొంటుంటామని అది సత్యమన్నారు. స్త్రీలను గౌరవించే చోట శాంతిసౌభాగ్యాలు విలసిల్లుతాయని తెలిపారు. మానవ జాతికి మహిళ ఒక వరం, మహిళాభ్యుదయానికి చిత్తశుద్ధితో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మహిళా బంధుగా ఆదరణ పొందుతుందన్నారు. ఇందుమతి శ్రీరంగం మాట్లాడుతూ పరిశుభ్రత జీవన విధానం కావాలన్నారు. యుక్త వయస్సు ప్రారంభంలో ఉన్న బాలికలు తమ శరీరంలో జరుగుతున్న మార్పులను గుర్తించి, వాటి పట్ల అవగాహనా పెంచుకోవాలన్నారు. ఉత్తమ ఆహారపు అలవాట్లు, చక్కటి నిద్ర మానసిక ఆరోగ్యానిస్తాయన్నారు. మహిళలంతా ఆర్థికంగా బలంగా మారడంతో పాటు సామాజిక, రాజకీయ రంగాల్లోనూ ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. ఉన్నత భవిష్యత్తు కోసం నిరంతరంగా సాధన చేసి అత్యుత్తమ ప్రగతిని సాధించాలని తెలిపారు. అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణించగలమని అతివలు రుజువు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇంటిని చక్కదిద్దడంలోనే కాదు, అంతరిక్షంలోనూ విహరిస్తున్నారని తెలిపారు. దేశ రక్షణలోనూ మేము సైతం అంటూ బాధ్యతలు తీసుకుని, విజయవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. క్రీడలు, వ్యవసాయం, వైద్యం, విద్య, రాజకీయం ఇలా ఏ రంగమైనా ఆకాశమేహద్దుగా మహిళలు దూసుకుపోతున్నారని తెలియజేసారు. యువత ఆకర్షణలతో పెడదోరణి పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాల పై దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. విద్యార్థుల పై తల్లిదండ్రులు, గురువులు పెట్టుకొన్న ఆశలను నెరవేర్చాలని తెలిపారు. ఆరోగ్యమైన పౌరులు దేశప్రగతికి కీలకమన్నారు. మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మేడ్చెల్ జిల్లా ఉపాధ్యక్షురాళ్లు జ్యోతి, ఏ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు రామగాళ్ల రమాదేవి, సంధ్య, డివిజన్ల అధ్యక్షురాళ్లు మారుతీ, పొన్నం రజిత, జోజమ్మ, భారతమ్మ, విజయ లక్ష్మి, యమున రాధ, గుండా జ్యోతి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఏఎంసీ డైరెక్టర్స్ అరుణ్ గౌడ్, నరేష్, పవన్, మహిళా సీనియర్ నాయకురాళ్లు బండి సుధ, కైలా, కల్పన, నాగ శిరీష, రామేశ్వరి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణలో ఇంకా మీకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందనుకోవడం మీ భ్రమనే

**– కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జారీ అయినా టీడీఆర్ బాండ్ల మీద పూర్తి స్థాయిలో విచారణ జరపాలి.**

**– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




**కూకట్ పల్లి, మార్చి 11 (ప్రజా జ్యోతి) :** తెలంగాణలో బి ఆర్ఎస్ పార్టీకి ఇంకా రాజకీయ భవిష్యత్తు ఉంటుందనుకోవడం మీ భ్రమే అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ స్టేట్ మైనారిటీ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడారు. అనంతరం సత్యం శ్రీరంగం మాట్లుడుతూ ఈ రోజు అనేక పత్రికల్లో వచ్చిన వార్తలు చూసాము కేటీఆర్ మాట్లడుతూ మా నాన్నకెసిఆర్ కి కాంగ్రెస్ పార్టీ లో ఉన్న ఎవ్వరు కూడా ఆవగింజ అంత కూడా పనికిరారు అని, మా నాన్న కెసిఆర్ స్థాయి వేరు అని కేటీఆర్ అన్నారని, అసెంబ్లీ కి వస్తే కాంగ్రెస్ వాళ్ళు అనేక మాటలు మాట్లాడుతున్నారు అని, ఆ మాటలు వినలేకే రాలేక పోతున్న అని కెసిఆర్ అంటున్నారని అన్నారు. అవును కేటీఆర్ వాస్తవమే మీ నాన్న స్థాయి వేరు, కెసిఆర్ లాగా 60 వేల పుస్తకాలు చదివిన వారు ఎవ్వరులేరు. అధికారంలో ఉంటే అధికారం వెలగబెడదాం, అధికారం లేకపోతే ప్రజలకు దూరంగా ఉండటం కెసిఆర్ నైజం, అధికారంలో ఉన్నపుడు ఆచిత పక్షపాతం అన్నదమ్ములకు, కూతురికి, కొడుకుకి, అల్లుడుకి, సామాజిక వర్గంలోని అందరికి పదువులు ఇవ్వడం ఇలాంటి చర్యలు ఎవ్వరు చేయలేదు మీ నాన్న కెసిఆర్ చేసారని అన్నారు. మీ నాన్నకెసిఆర్ కి మా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి పోటీయే లేదు, ఎందుకంటే మీరు ఎన్ని కేసులు పెట్టిన, ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఏనాడూ ప్రజల సమస్యలు మీద పోరాటం వీడని వ్యక్తి ప్రజల మధ్యనే ఉండి ప్రజా సమస్యల మీద పోరాటం చేసిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. ఏనాడూ ప్రజలను వీడని వ్యక్తి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తొమ్మిది సంవత్సరాలు రాష్ట్రాన్ని దోచుకుని ఫామ్ హౌస్ లో ఉండి ఇవాళ బయటకు వస్త అంటుండు మరి మీరు విధ్వంసం చేసిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం పడుతుందని, ఏడాది పాటు కనిపించని కేసీఆర్ ఏమొకం పెట్టుకొని బయటకు వస్తడో తెలుస్తదని అన్నారు. భారతీయ జనతా పార్టీ ముసుగులో బారాస పేరు పెట్టుకుని మళ్లీ తెలంగాణ సెంటిమెంట్తో వస్తే ప్రజలు ఎట్లా స్వీకరిస్తారో చూద్దాం అని అన్నారు. తెలంగాణలో ఇంకా మీకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందనుకోవడం మీ మూర్ఖత్వం, రాజకీయ భ్రమనే అన్నారు. తెలంగాణ సమాజానికి ద్రోహం చేసి భారతీయ జనతా పార్టీ ముసుగులో భారత రాష్ట్ర సమితి అని పెట్టుకున్నారు. ఆయన ఏం చేస్తారో అని మేము వెయిట్ చేస్తున్నాం. ఇంకా మిమ్మల్ని భరించడానికి తెలంగాణ ప్రజలు ఎవ్వరు సిద్దంగా లేరని కెసిఆర్ బయటకు వచ్చినాక తెలుస్తది, వాళ్ళ, వీళ్లను బతిమిలాడుకొని పార్టీని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాడు. బిజెపి ఆటలో మీరు ఎట్లా కీలుబొమ్మగా మారారో అంతా తెలుసు అని పామ్ హౌస్ నుండి బయటకు వస్తే ఎట్లా ఉంటదో మేము చూస్తాం అని అన్నారు.

## ప్రజా సంక్షేమమే మన ప్రభుత్వ లక్ష్యం కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 11(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజల స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం పలు ఆహ్వానాలు, వినతి పత్రాలను స్వీకరించి సాను కూలంగా స్పందించారు ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు.. నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడు తానన్నారు ప్రజల స్థానిక సమస్యలు పరిష్కరించ డానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం- నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ మార్చ్ 11(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాచుపల్లి 2వ డివిజన్ ప్రగతి నగర్ ప్రెసిడెంట్ సురగణి వీరబాబు పెద్దనాన్న వీరాస్వామి గత కొన్నిరోజులుగా అనారోగ్యం తో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్తోమత లేదుఅని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 4,00,000/- ల సీఎం సహాయనిధి – ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 4,00,000/- (నాలుగు లక్షల రూపాయలు ) సీఎంర్ఎఫ్ – లోక్ మంజూరి పత్రాలను వీరబాబు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ 1వ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజి రెడ్డి, 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మ రావు , ప్రశాంత్ రెడ్డి, షఫీ, సురేందర్, శివ కుమార్, మల్లేష్, మొహ్మద్ పాల్గొన్నారు.

## బస్టాండ్ ను తొలగించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

కీసర/మార్చి/11(ప్రజా జ్యోతి)



నాగారం మున్సిపాలిటీ 7వ వార్డు ఎస్వి నగర్ మెయిన్ రోడ్ విజయ హాస్పిటల్ గేట్ ప్రక్కన సుమారు 25 సంవత్సరాల నుండి ఉన్న బస్టాండ్ ను స్థానిక మున్సిపాలిటీ నుండి కానీ సంబంధిత ఏ డిపార్ట్మెంట్ ద్వారా కానీ ఎలాంటి అను మతులు లేకుండా ఇష్ట రాజ్యంగా రాత్రికి రాత్రే తొలగించిన విజయ హాస్పిటల్ యాజ మాన్యం ఇట్టి విషయంపై స్థానిక కాలనీ వాసుల ద్వారా సమాచారం అందుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు 9వ వార్డు మాజీ కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడు తూ ఎలాంటి అనుమతులు లేకుండా బస్సు స్టాండ్ ను తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని బస్సు స్టాండ్ ను యాద తదంగా పునర్నిర్మించాలని ముందే వేసవి కాలం కావడంతో నిలువ నీడ లేక స్కూల్ పిల్లలు,కాలేజ్ విద్యార్థులు, మహిళలు, వయో వృద్ధుల బాధలు చెప్పలేనివి అని. తక్షణమే బస్సు స్టాండ్ నిర్మించని యెడల వచ్చే ప్రజావాణి కార్యక్రమంలో కాలనీ ప్రజలం అందరం కలిసి కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేపడు తామణి అలాగే CDMA ఉన్నతధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు, వీరా రెడ్డి, పంజలా నర్సింహా గౌడ్, మర్రి కొండల్ రెడ్డి,దుడికి ప్రభు కిరణ్, కోటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు శ్రీనివాస్

## ఆరెకటిక మహాసభకు తరలి వెళ్లిన జహీరాబాద్ ఆరెకటిక బంధువులు



జహీరాబాద్, మార్చ్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్ తెలంగాణ రాష్ట్ర ఆరెకటిక మహాసభ రవీంద్ర భారతిలో నిర్వహించున్నారు. రాష్ట్రంలో నలుమూలలగా కదిలి వచ్చిన ఆరెకటిక సంఘాలు జహీరాబాద్ నుండి ఆరెకటిక సంఘం వాళ్ళు రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఇక్కడి నుండి రవీంద్రభారతిలో జరుగు తున్న మహాసభ కి పాల్గొంటున్నామని అన్నారు. ఈ సభ ముఖ్య ఉద్దేశం వివిధ అంశాలపై సంఘం అభివృద్ధి కొరకై నిర్మించానని తెలిపారు. ఈ సభకి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్రం మంత్రి వర్యులు సీఎం రేవంత్ రెడ్డి అలాగే మంత్రులు ముఖ్య నేతలు పాల్గొంటున్నా రని ఆరెకటిక బంధువులను గుర్తించాలని వివిధ రంగాల్లో రాణియాలని రాష్ట్రంలో ఎలాంటి ఆధారం లేకుండా ఉంటున్నా మని బిసి - డి నుంచి బీసీ - ఏ లోకి మార్చాలని ప్రభుత్వాన్ని కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఆరెకటిక సంఘం యువజన సంఘం ఈ సభని విజయ వంతం చేయాలని ఇక్కడి నుండి బయలుదేరారు. సంఘం బంధువులు మొగులాజీ ఖతికే, ఆనంద్ ఖతికే హరిఓం, రమేష్ ఖతికే సత్యనారాయణ, రాజకుమార్, మారుతీ రావు, తులసి దాస్, హరిఓం, చంద్రశేఖర్, తుకరామ్, ప్రకాష్, అంరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులుగా కోకిల గడ్డ ఫణీంద్ర కుమార్ నియామకం

**- నియామక పత్రాన్ని అందజేసిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి**

కూకట్ పల్లి, మార్చి 11 (ప్రజా జ్యోతి) :



అయ్యన్ టి యు సి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులుగా కోకిలగడ్డ ఫణింద్ర కుమార్ నియామకమయ్యారు. ఈ నియామక పత్రాన్ని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయ కుండా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతారని అన్నారు. ఈ పదవి పద్ధతులు రావడానికి కారణమైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బుద్ధారం మురహరికి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డికి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మరోసారి రుజువు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో 114 డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల మైకల్, కొమ్ము బాబురావు, గిరి నాయుడు, వెంకటేష్ గౌడ్, రాకేష్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలోని శివలింగాన్ని కాళ్లతో తొక్కిన వారిని శిక్షించకుంటే సహించేది లేదు

**- మత్తు పదార్థాలు సేవించి గుడిలోకి ప్రవేశించారని నిందితులకు వత్తాసు పలుకుతున్న పోలీసులు**

**- నిందితులను శిక్షించకుండా హిందూ మనోభావాలను దెబ్బతీస్తున్నారు**

**- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**

కూకట్ పల్లి, మార్చి 11 (ప్రజా జ్యోతి) :



దేవాలయాల మీద దాడులు చేసిన వారిని సహించేది లేదని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాంధీనగర్ లో ఉన్న శివాలయం లో శివ లింగాన్ని చెప్పు కాళ్లతో తొక్కి హిందు మనోభావాలను, విశ్వాసాన్ని దెబ్బ తిసిన దుర్మార్గులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ను వారి నివాసం దగ్గర అక్రమ అరెస్ట్ చేసి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ శివాలయం మీద జరిగినటువంటి దాడిని తీవ్రంగా ఖండిస్తున్న అలాగే ధర్నాకు పిలుపునిచ్చిన బీజేవైఎం బిజెపి నాయకులను అక్రమ అరెస్టులు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. మత్తు పదార్థాలకు బానిసై మతిస్థిమితం లేకుండా దొంగతనానికి పాల్పడినట్లుగా పోలీస్ అధికారులు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. హిందూ దేవాలయాలపై జరుగుతున్న ప్రతి దాడిలో ఒక కుట్ర కోణం కనపడుతున్నా కూడా పోలీసులు మత్తు పదార్థాలు, మతిస్థిమితం లేకుండా అని చెప్తూ నిందితులకు వత్తాసు పలకడం బాధాకరమైన విషయం అన్నారు. శివలింగం మీద చెప్పులతో తొక్కుతూ దొంగతనానికి పాల్పడిన నిందితుల పేర్లను వెంటనే బయటపెట్టాలని అలాగే వారిపైన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు తప్పవని పోలీస్ యంత్రాంగాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. అరెస్టు అయిన వారిలో బిజెపి నాయకులు మహేందర్, పున్నారెడ్డి, సంతోష్, శివ, రమేష్, రాజు తదితరులు ఉన్నారు.

## ఫార్మాసిటీని రద్దుచేసి కాంగ్రెస్ మాట నిలబెట్టుకోవాలి

**- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**- ఫార్మా భూ బాధితులతో కుర్మిద్దలో భూ సదస్సు**

**- ఈ నెల 21న పాదయాత్ర, 22న కలెక్టరేట్ ముట్టడి**

**- ముట్టడిలోపు ప్రభుత్వం రైతులతో చర్చలు జరపాలి**

యాచారం, మార్చి 11 (ప్రజాజ్యోతి):



నాడు ఫార్మాసిటీకి వ్యతిరేకంగా రైతులు పెద్దఎత్తున ఉద్యమం కొనసాగిస్తుంటే కాంగ్రెస్ నాయకులు ఈ ప్రాంతంలో పర్యటించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫార్మాసిటీ రద్దు చేస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఫార్మాసిటీలో భూములు కోల్పోతున్న భూ బాధిత రైతులతో మంగళవారం కుర్మిద్దలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన భూ సదస్సులో జాన్ వెస్లీ పాల్గొని మాట్లాడారు. ఫార్మాసిటీ లో భూమి కోల్పోయిన రైతులకి ఒక ఉద్యోగంతో పాటు ఎకరాకు 121 గజాలు కాకుండా 800 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్కువ ధరకే భూముల్ని బలవంతంగా తీసుకోవడంతో రైతులు భూమిలేని నిరుపేదలుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ ధరలకు అనుగుణంగా రైతులకు రేటు ఇవ్వాలన్నారు. ఫోర్త్ సిటీ పేరుతో లక్షా ఎనభై వేల ఎకరాల్లో 7 మండలాల్లో దాదాపు 70 గ్రామాల్లో భూములను ఆక్రమించుకోవడానికి రైతులు ఇవ్వకుండానే రైతుల వద్ద చర్చ జరగకుండానే ఆ భూముల్ని తమ స్వాధీనంలోకి తీసుకొని అభివృద్ధి చేస్తున్నట్లుగా ముఖ్య మంత్రి వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇది పూర్తిగా రైతాంగం హక్కులను హరించి వేసేలా కాంగ్రెస్ నియంతృత్వ ధోరణిని అవలంబిస్తుందని ఈ విధానాన్ని సిపిఎం పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. రైతుల భూములు రైతులకే ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఫార్మా సిటీకి వ్యతిరేకంగా ఈ నెల 20, 21న కుర్మిద్ద నుంచి కలెక్టరేట్ కు పెద్ద ఎత్తున రైతులతో కలసి పాదయాత్ర నిర్వహిస్తామని 21న కలెక్టరేట్ ముట్టడి ఉంటుందన్నారు. ఆలోగా కలెక్టర్ రైతులతో చర్చలు జరిపి డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వం కూడా అదే తరహాలో జోక్యం చేసుకోవాలన్నారు. రైతులకు వ్యతిరేకంగా వ్యవహరించిన ప్రభుత్వాలు గల్లంతవుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి రామచంద్ర, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, మండల కార్యదర్శి ఆల్లంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బ్రహ్మయ్య, జంగయ్య, మండల కమిటీ సభ్యులు, దంతుక పెద్దయ్య, కావలి జగన్, పిరాటి వెంకటయ్య, విప్లవ కుమార్, అడ్వకేట్ అరుణ్ కుమార్, ఇతర నాయకుల తో పాటు రైతులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాకు విశేష స్పందన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య





**- 122 హాజరు కాగా 69 మంది సెలెక్ట్**

**చేవెళ్ల మార్చి 11(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి మహిళల నుంచి విశేష స్పందన లభించింది. చేవెళ్ల మండల కేంద్రంలోని కేజిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే యాదయ్య ఆధ్వర్యంలో మల్టీ నేషనల్ కంపెనీ (ఎంఎన్సి) మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని మంగళవారం ఎమ్మెల్యే యాదయ్య జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి 122 మంది హాజరు కాగా వారిని ఇంటర్వ్యూ చేసి వారిలో 69 మంది సెలెక్ట్ అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ మహిళలు సమయాన్ని వృధా చేయకుండా వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. సెలెక్ట్ అయిన మహిళలకు నియమక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, చేవెళ్ల మున్సిపాలిటీ కమిషనర్ పూర్ణచందర్, ఎమ్మార్వో కృష్ణయ్య, పిసిసి ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, పిసిసి సభ్యులు షాబాద్ దర్శన్, మొయినాబాద్ మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, డైరెక్టర్ పాండు యాదవ్, మహేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీల సంగం అధ్యక్షులు బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, ఓబీసీ మండలాధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, ముడిమ్యాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, మాజీ సర్పంచులు ధవాల్గారి గోపాల్ రెడ్డి, కేసారం శ్రీనివాస్ యాదవ్, భీమయ్య, నరేందర్ గౌడ్, శంకర్పల్లి నాయకులు గోపాల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పరిగి నియోజకవర్గాన్ని నూతన రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి




**- టీ-జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్**

**- గ్రామాల ముఖ్య నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం**

**- నూతన గ్రామపంచాయతీలు మండలాలు, ఏర్పాటు చేయాలని తీర్మానం**

**పరిగి, మార్చి 11 (ప్రజాజ్యోతి):**

పరిగి మున్సిపాలిటీలో టీజేఏసీ, ఎల్ హెచ్ పి ఎస్, భారత్ ముక్తి మోర్చా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గం నూతన రెవెన్యూ డివిజన్‌గా అలాగే పరిగి నియోజకవర్గంలో నూతన మండలాలు, నూతన గ్రామపంచాయతీల ఏర్పాటు గురించి మంగళ వారం ఏబిఎస్ ప్లాజా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు టీ-జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్ నియోజకవర్గంలోని పలు గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా ఈ క్రింది తీర్మానాలను ఆమోదించి ప్రభుత్వం త్వరితగతిన తగు చర్యలు చేపట్టాల ని కోరడం జరిగింది. ప్రభుత్వం త్వరితగతిన పరిగి నియోజకవర్గాన్ని నూతన రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. పరిగి నియోజకవర్గంలోని ప్రస్తుతం ఉన్న మండలాలలో పరిపాలనా సౌలభ్యం కోసం అవకాశం ఉన్న గ్రామాలతో నూతన మండలాల ఏర్పాటులో భాగంగా ప్రస్తుత పూడూరు మండలంలో కంకల్ నూతన మండలాన్ని, ప్రస్తుత చౌడపూర్ మండలంలో నూతన మరికల్ మండలాన్ని, దోమ మండలంలో నూతన దిర్సంపల్లి మండలాన్ని, గండ్వీడ్ మండలంలో నూతన వెన్నచెడ్ మండలాన్ని అనువైన గ్రామాల తో ప్రజాభిప్రాయ సేకరణ మేరకు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటుకు అవకాశం ఉన్న పూడూరు మండలంలోని మాటుగూడెం గ్రామాన్ని, పరిగి మండలంలోని బాబాపూర్ గ్రామాన్ని, దోమ మండలం లోని బడెంపల్లి పెద్ద తండా, ఊట్పల్లి పెద్ద తండా, గుండాల తండా, హుస్సేనాయక్ తండా లను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం లో తీర్మానం చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం పరిగిని రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడంతో పాటు నియోజకవర్గంలో అనువైన చోట నూతన మండలాలను నూతన గ్రామ పంచాయతీలను ప్రజాభిప్రాయ సేకరణ మేరకు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మరియు ప్రజా సంఘాల నాయకు లు గోపాల్ రెడ్డి, పి గోవింద్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ఎం ఎస్ భాను ప్రకాష్, పి నర్సిములు, ఎం వెంకట్రాములు, ఎం రవీందర్, ఉప్పరి కృష్ణయ్య, మంగలి నారాయణ, రమేష్, ఏ కృష్ణయ్య, ఎం వెంకటేష్ , ఎమ్ రమేష్, వి పాండు, బి నర్సింలు, సి సత్యయ్య, పి మల్లేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**జహీరాబాద్, మార్చ్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝరాసంగం మండలంలోని కుప్పానగర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపు కున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఝరాసంగం ఎస్ ఐ నరేష్ మాట్లాడుతూ మహిళలను గౌరవించడం మంచి సంస్కృతి అని, పూర్వీకులు తమపేర్ల ముందు మహిళల పేర్లను పెట్టే ఆచారం శాతకర్ణులను చూస్తే తెలుస్తుందన్నారు. గ్రామపెద్దలు మల్లికార్జున్ పాటిల్, రాజ్ కుమార్‌లు స్త్రీల ఔన్నత్యాన్ని తెలుపుతూ వారికున్న ఓపిక, మనోధైర్యం చాలా గొప్పవన్నారు, మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటును హర్షించారు, తమవంతు సహకారాన్ని ఎల్లప్పుడూ ఉంటాయని వారు,అలాగే బోగ భీమన్నలు తెలిపారు. ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ చక్కని కార్యక్రమం అని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు ప్రసాద్,దామోదర్, నాగేశ్వర్, విష్ణు వర్ధన్, అమర్ నాథ్, ఉపాధ్యాయులు సురేష్, కిష్టయ్య, నాగమణి, ఈశ్వరమ్మ, నిర్మల, సంగీత, సరిత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంకు

**- ఉపాధ్యాయులు మనోహర్ రావు**



**కొల్చారం ( ప్రజాజ్యోతి):**

మారుమూల గ్రామంలో జన్మించి ప్రభుత్వ బడిలో విద్యాభ్యాసం చేసినాస్తి విద్యా: సమంచక్షు:విద్యను మించిన కన్నులు లేవు అన్న చందంగా రాసిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగంలో మొదటి లేదా రెండవ ర్యాంకు సాధిస్తూఎన్నో ఉద్యోగాలను వదులుకొని ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి విద్యార్థులలో స్ఫూర్తిని నింపిగ్రూప్ 2లో రాష్ట్రస్థాయి లో మూడవ ర్యాంకు, మల్టీ జోనల్ స్థాయిలో మొదటి ర్యాంకును సాధించిన మరియు జూనియర్ లెక్చరర్ గా బుధవారం నాడు ముఖ్యమంత్రిచే అపాయింట్మెంట్ లెటర్ అందుకుంటున్న అపర మేధావి అక్షర దివిటీగా తన విజ్ఞాన కిరణాలను విద్యార్థులకి పంచిన ఆచార్య సూర్యుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంసాన్ పల్లి సోషల్ ఉపాధ్యాయులు బిరాధర్ మనోహర్ రావుకుపాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

# గ్రామం పై వివక్ష ఎందుకు...

**- చెట్ల గౌరారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం ఏర్పాట్లు**

**- కొందరు గుర్తుతెలియని వ్యక్తులు కాలనీ రోడ్డుని తొవ్వే వేశారు**

**- అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి చేస్తున్న ప్రయత్నం ఎక్కడికి దారి తీస్తుంది**


**మనోహరాబాద్, మార్చ్ 11 ( ప్రజా జ్యోతి)**



మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని చెట్ల గౌరారం గ్రామంలో రాజ్యాంగం అధినేత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు కోసం భూమి పూజ చేశారు. వీరిపై కక్షగట్టిన మరి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం, కాలనీకి నాడిచే జెసిబి సహాయంతో చెట్ల గౌరారం గ్రామంలో కాలనీవాసులు నడవ కుండా పూర్తిగా గుంతలు తొవ్వి వేశారు. గ్రామంలో ఎప్పుడు ఎలాంటి ఉద్రిక్తత మొదలవుతుందో అని గ్రామ ప్రజలు బిక్కు బిక్కు మంటూ మీడియాతో విలబోసుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చెట్ల గౌరారం, గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఒక వర్గం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టాపన చేస్తామని మరొక వర్గం కాలనీవాసులు నడవకుండా జెసిబి సహాయంతో కాల్వ తోవడంతో గ్రామంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అని ప్రజలు భయాందోళనలో గురవుతున్నారు.

# శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు పొందిన అశోక్ సాదుల

**- వైభవంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్న**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 11:**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని ఉసిరిక పల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అశోక్ సాదుల మంగళవారం నాడు హైదరాబాద్ నగరంలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి, ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. హైదరాబాద్ నగరంలోని హైటెక్ సిటీ లోని మై హోమ్స్ గ్రూప్స్ ఆధ్వర్యంలో నిర్మించిన హనుమాన్ దేవస్థానం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా చిన్న జీయర్ స్వామి తోపాటు మై హోమ్స్ గ్రూప్స్ చైర్మన్,డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు పాల్గొన్నారు., దాంట్లో భాగంగా బిజెపి యువ నాయకులు అశోక్ సాదుల కూడా కార్యక్రమంలో పాల్గొని వారిని మరియదపూర్వకంగా కలవడం జరిగింది,ఈ సందర్భంగా అశోక సాధుల మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు తీసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని,అదేవిధంగా మై హోమ్స్ గ్రూప్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావును, మర్యాదపూర్వకంగా కలవడం సంతోషకరంగా ఉందని అశోక్ సాధుల మీడియాతో మాట్లాడుతూ అన్నారు.

# వైకల్య గుర్తింపు కార్డు కొరకు యు డి ఐ డి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీల్ జెన్**

**వికారాబాద్ ప్రతినిధి మార్చి 11(ప్రజా జ్యోతి):**




ప్రత్యేక వైకల్య గుర్తింపు (సదరం)కార్డు కొరకు యుడిఐడి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళ వారము కల్లెక్టేట్ వి సి హాలు నందు జిల్లా గ్రామీణ అభివృది అధికారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సదరం క్యాంపులు, ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు, ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సదరం ధ్రువీకరణ పత్రాల కోసం యుడిఐడి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ, విఎల్ఇ కేంద్రాలను ఆశ్రయిం చేవారని, ఇప్పుడు వీటితోపాటు యుడిఐడి పోర్టల్, స్వంత మొబైల్ ద్వారా రిజిస్ట్రేషన్ మరియు స్లాట్లు చేసుకోవచ్చని తెలిపారు. క్యాంపుల వివరాలు కూడా సందేశం (మెసేజ్) ద్వారా తెలియజేయడం జరుగుతు ందని తెలిపారు. 21 రకాల వైకల్యం కలిగిన వారు యుడిఐడి ( యూనిక్ డిజాబ్లిటీ ఐడి ) కార్డును పొందవచ్చని తెలిపారు. సదరం కార్డును కూడా పోస్టల్ ద్వారా అభ్యర్థులకు చేరవేయడం జరుగుతుందని అన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్నవారు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, దివ్యాంగులు ఎలాంటి అపోహలకు గురికాకుండా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో సదరం క్యాంప్ నిర్వహించే సందర్భాల్లో దివ్యాంగులకు అసౌకర్యం కలుగకుండా ర్యాంపు, త్రాగునీరు, టై లెట్స్ అన్ని మౌలిక సదుపాయా లు కల్పించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా వైద్య అధికారి వెంకట రావణ, డి సి ఎచ్ ఎస్ ప్రదీప్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, సుపరింటెండెంట్ వినోద్, డి పై ఎం నర్సిములు, ఎ పై ఎం కమలాకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం ఇంటి నుండే మొదలవ్వాలి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి

**- స్వశక్తితోనే మహిళా సాధికారిత టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్**

**మెదక్ (ప్రజాజ్యోతి) :**




సమానత్వం ఇంటి నుంచే మొదలవ్వాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టీఎన్జీవో భవన్లో టీఎన్జీవో మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలన్నారు. అంతరిక్షంలోకి వెళ్ళిన సునీత విలియమ్స్ లాంటి వారితో స్ఫూర్తి పొందాలన్నారు. ఆర్థిక అభివృద్ధిలో మహిళల క్రియాశీలక పాత్ర కుటుంబ అభివృద్ధికి దోహదపడుతుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక నూతన చట్టాలను అమలు చేస్తుందని, మహిళా సంఘ సమావేశాల ద్వారా వారికి అవగాహన కల్పించి మహిళల సంరక్షణకు పాటుపడుతున్నాయన్నారు. అంతకు ముందు టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ మాట్లాడు తూ.. మహిళలు స్వశక్తితోనే మహిళా సాధికారత సాధించగలరని ఉద్ఘటించారు. సమాజ అవసరాలకనుగుణంగా సంపూర్ణ నిర్మాణాత్మక శక్తిగా ఎదిగి ఆర్థికంగా, సామాజికంగా మరియు రాజకీయంగా అభి వృద్ధి చెందినప్పుడే మహిళా సాధికరిత సాధ్యమవు తుందన్నారు. సావిత్రిబాయి పూలే లాంటి మహనీయురాలతో స్ఫూర్తి పొంది ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. మహిళా ఉద్యోగులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్ తో కలిసి గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి మరియు మహిళా జిల్లా అధికారులను ఉద్యోగులను శాలువా మేమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల మరియు తెగల అభివృద్ధి అధికారులు శశికళ, నీలిమ, మెప్మా పీడీ ఇందిరా, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, సిడిపిఓలు వెంకటరమణ, పద్మలత, విద్యాశాఖ ఏడి విజయలక్ష్మి, టిఎన్జీవో జిల్లా సహా అధ్యక్షులు ఇక్బాల్ పాషా, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఫజలుద్దీన్, లీల, సంయుక్త కార్యదర్శులు శివాజీ, రాధా, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి నర్సింలు, క్రీడల కార్యదర్శి గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు మరియా, సలావుద్దీన్, సతీష్, నర్సాపూర్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు శేషాచారి, రాకేష్ ఏడుపాయల వనదుర్గ యూనిట్ కార్యదర్శి ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు జంగం నగేష్, గ్రంథాలయ సంస్థ ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి, శంకర్, ఏ ఈ ఓ ల ఫోరం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, క్లాస్ ఫోర్త్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, రిజ్వాన్ అలీ, మెడికల్ ఫోరం కార్యదర్శి మంజుల, మెప్మా సునీత, జిల్లాలోని మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు పూర్తి అయిన సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు

**- బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా**

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 11:**



గత సంవత్సరం నుండి నర్సాపూర్,తూప్రాన్ ప్రధాన రహదారి నుండి శివ్వంపేట మండలం దొంతి గ్రామం మధ్య వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డును బీజీ రోడ్డుగా మార్చడం పట్ల దొంతి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డికి తాజా మాజీ ప్రజా ప్రతినిధులు దొంతి బిఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అసంపూర్తిగా పెండింగ్ లో ఉన్న ఈ రోడ్డు వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఈ విషయాన్ని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే తమ రోడ్డు సమస్య కోసం ఆమె సహకరించి బిటి రోడ్డు కోసం కోసం కృషి చేశారని గ్రామస్తులు అంటున్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యక్షులు లాయక్, మండల పార్టీ ప్రచార కార్యదర్శి బుద్ధుల బిక్షపతి,నాయకులు గంగం నరేంద్ర గుప్తా,వంజరి రాహుల్. కొత్త శ్రీనివాస్, బొడ్డు సుధాకర్, గుర్రం శ్రీకాంత్ రెడ్డి, గోత్రాల లక్ష్మీనరసయ్య,వరిగే కాంతం, పోతుగాని నరేష్,చాకలి దశరథ, జగిని చంద్రం, మంగలి బాలు, బుడిగే ఆంజనేయులు గౌడ్, కటికే శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామాలు మరింత అభివృద్ధి

- యునైటెడ్ వే ఆఫ్ ముంబై వారి సహకారంతో పచ్చదనంతో పల్లెలు
- ప్రిన్స్ పైప్ మద్దతుతో జల సంజీవని గ్రామాల అభివృద్ధి

నారాయణఖేడ్:

స్వచ్ఛంద సంస్థల సహకారంతో చాప్ట మరియు అబ్బెంద పలు గ్రామాలకు యునైటెడ్ వే ఆఫ్ ముంబై వారి సహకారంతో మరింత అభివృద్ధి చెందుతున్నాయని జిల్లా మేనేజర్ శివరాజ్ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చాప్ట మరియు అబ్బెంద గ్రామాలకు కొత్తగా నిర్మించిన కొత్త చెక్ డ్యాం లను వారి బృందం ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ యునైటెడ్ వే ఆఫ్ ముంబై జల సంజీవని విలేజ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద ప్రిన్స్ పైప్స్ మద్దతుతో గ్రామాభివృద్ధి కార్యక్రమం కింద వ్యవసాయ ఉత్పాదకత ను ప్రోత్సహించడంతో పాటు భూగర్భ జలాల పెంచడం జరుగుతుందని అన్నారు. మరియు పునరావాసాన్ని మెరుగుపరచడంతో పాటు నీటి సంరక్షణ మరియు స్థిరమైన అభివృద్ధి. మరోవైపు భూగర్భ జలాలు అట్టడుగు యుండగా , భూగర్భ జలాల పెంచాలని మరియు ప్రాంతంలో నీటి కొరత సమస్యలను పరిష్కరించడానికి. గైరాన్ తండా, సీతారాం తండా వద్ద నిర్మించిన రెండు చెక్‌డ్యామ్‌లు మరియు చాప్టా గ్రామంలో 3వ కొత్త చెక్ డ్యామ్ నిర్మించబడ్డాయి అని అన్నారు. ఈ ప్రాజెక్ట్ కింద



మల్టీలేయర్ ఫార్మింగ్, అగ్రోహార్టికల్చర్, నర్సరీలు మరియు ఫాంపాండ్స్ వంటి కార్యకలాపాలు రైతులను ఉత్పాదకతను పెంచడానికి, వాతావరణ స్థితిస్థాపకతను పెంచడానికి మరియు జీవనోపాధిని స్థిరంగా మెరుగు పరచడానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మరియు విద్యా విభాగం కింద చాప్టా ప్రభుత్వ పాఠశాలలు మరియు అబెంద ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం ప్రారంభించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే ముంబై వారి జిల్లా మేనేజర్ శివరాజ్ నాయక్, ఇంచార్జ్ మేనేజర్ తంబాలి, ఇంజనీర్ కృష్ణ మరియు ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, ప్రియాంక, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సింగల్ రోడ్డుకే పరిమితం అవుతున్న వెల్దుర్తి -మెదక్ రహదారి.



- డబల్ రోడ్డు వేయాలంటూ సంతకాల సేకరణ..
- రహదారులు ఇబ్బందుల్లో వాహనదారులు..
- పట్టించుకోని అధికారులు

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చి 11.

ఎందుకో మరి వెల్దుర్తి నుండి మెదక్ సింగిల్ రోడ్లకే పరిమితమవుతోంది. వెల్దుర్తి నుండి మెదక్ కి సింగల్ రోడ్లు ఇంత వరకు డబుల్ రోడ్ల కు నోచుకోలేదు, దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెల్దుర్తి నుండి మెదక్ వెళ్లే ప్రధాన రహదారి డబల్ రోడ్డు నిర్మాణం పనుల్లో జాప్యాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. మండల కేంద్రంలోని ఉప్పు లింగాపూర్, కొత్తపల్లి, రామయ్యపల్లి, బండ పోసాని పల్లి, చెట్లుపల్లి, గ్రామాల్లోకి వెళ్లి రోడ్డు నిర్మాణం చేపట్టాలని సంతకాల సేకరణను సిపిఎం నాయకులు చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంపై సిపిఎం నాయకులు మరియు గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే సిపిఎం నాయకులు గౌరీ మాట్లాడుతూ వెల్దుర్తి మండల కేంద్రం నుండి మెదక్ కు స్కూల్ బస్సులు, చాలామంది విద్యార్థులు, వ్యాపారులు, ఆటోలు, ప్రయాణికులు, ఎంతోమంది ద్విచక్ర వాహనదారులు, ఈ గుంతల మయమైన రోడ్డు నుండి ప్రయాణం చేస్తూ ఎంతో ఇబ్బంది పడుతున్నారని, మరికొన్ని చోట్ల రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు ఉండడంతో వాహనదారులు ఎప్పుడు ఏంజరుగుతుందోనని భయ పడు తున్నారు. ఈ రోడ్డు పై ప్రయా ణం రాత్రి, పగలు తేడా లేకుండా వాహనదారు లు జాగ్రతగా వెళ్లాల్సి ఉంది.అంతేకాకుండా ఏదైనా అత్యవసర పరిస్థితులలో మెదక్ ఏరియా దావఖానకు వెళ్లడానికి ఈ రోడ్డు వెంబడి ప్రయాణం చేయడానికి చాలా ఇబ్బందికరంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



అంతేకాకుండా ప్రమాదాలు కూడా జరుగు తున్నాయని మండల నాయకులు గౌరీ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో మండల కేంద్రం నుంచి అన్ని జిల్లా కేంద్రాలకు డబల్ రోడ్డు మంజూరు అయినప్పటికీ వెల్దుర్తి మండలం లోని, వెల్దుర్తి మెదక్ రోడ్డు మాత్రం ఇప్పటికీ ఇంకా పెండింగ్ లోనే ఉందని సిపిఎం మండల కార్యదర్శి గౌరీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఈ రోడ్డును డబల్ రోడ్డు గా మంజూరు చేయవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి నరసమ్మ, సత్తులు, మల్లేశం, మరియు తాపీ హమాలి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ (ప్రజాజ్యోతి )

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో దివ్యాంగుల ప్రజావాణి కార్యక్రమం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. . జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్వయంగా దివ్యాంగుల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రత్యేక ప్రజావాణి విశేష స్పందన లభిస్తుందని వారి ద్వారా స్వీకరించిన దరఖాస్తును సత్వర న్యాయం జరిగే దిశగా చర్యలు చేపడతామన్నారు, దివ్యాంగుల వివిధ సమస్యలపై 23 దరఖాస్తు స్వీకరించడం జరిగిందని తెలిపారు. మానవతా దృక్పథంతో వాటిని త్వరగా సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా వరి పంటకు నీటి వనరులు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ (ప్రజాజ్యోతి )

ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా వరి పంటకు నీటి వనరులు, జిల్లాలో ఇరిగేషన్ ఆయకట్టు ద్వారా నీటి వనరులను సమర్థవంతంగా వరి పంటకు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం పాపన్నపేట మండలం ఎల్లాపూర్ శానాయ పల్లి పొడిచినపల్లి గ్రామాలలోని ఎఫ్ ఎన్ కెనాల్ ఆయకట్టు చివరి నీటిపారుదల వ్యవస్థను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా వరి పంటకు నీటి వనరులు , కెనాల్ కాలువలు, ఆయా ప్రాంతాలలో ప్రస్తుత యాసంగిలో రైతులు సాగు చేస్తున్న వరి క్షేత్రాలను పరిశీలించారు. బోరుబావుల కింద సాగవుతున్న వరి పైరు ఏ స్థితిలో ఉంది, సాగునీటి లభ్యత ఏ మేరకు అందుబాటులో ఉంది అన్న అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. వ్యవసాయ అధికారులను, సంబంధిత రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారు,, మిగితా విస్తీర్ణంలో వరి పంట దిగుబడులు చేతికి వచ్చేందుకు ఇంకా ఎంత సమయం పడుతుంది, ఎన్ని తడులు నీరు అవసరం అవుతుంది, గతేడాది యాసంగిలో పంటల పరిస్థితి ఎలా ఉండింది, ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు తదితర వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఏ.ఈ విజయ్ కుమార్, సంబంధిత అధికారులు రైతులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్ పెళ్లిరోజు వేడుకలు

**– శివ్వంపేట మాజీ సర్పంచ్ స్రవంతి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**



న్యూస్ శివ్వంపేట

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్ పెళ్లిరోజు వేడుకలు మంగళవారం నాడు ఘనంగా జరిగాయి.శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తల మధ్య వారాల గణేష్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.వారాల గణేష్ ప్రతి ఒక్కరికి సుపరిచితుడు కావడంతో ఆయన పెళ్లిరోజు సందర్భంగా పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై శు భాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి నవీన్ గుప్తా, నాయకులు వంజరి గౌరీ శంకర్, బిస్కుంది అంజయ్య, కమలయ్య గారి వెంకటేష్, బిజిలిపురం సత్తయ్య, షేక్ అలీ, ఈసారపు రాజు గౌడ్, బిస్కుందు నాగేష్,కమ్మరి ఆచారి,బాసంపల్లి ప్రభు లింగం గౌడ్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్, దావూద్, కములయ్య గారి రాములు,వంజరి నాగభూషణం, వజ్జా శ్రీనివాస్, ఇసుగారి శ్రీనివాస్, దానబోయిన కృష్ణ, మెతుకు మల్లేష్, సరిగారి హరికృష్ణ, మహేష్ యాదవ్, ముదగళ్ల ముత్యాలు, సద్దాం, నిఖిల్, సల్మాన్,మణికత గౌడ్,ఇసు గారి మధు, కార్తీక్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు,

## మహిళలు లేని ఇల్లు దీపం లేని కోవెల లాంటిది

**– ప్రగతి నగర్ వార్డ్ మెంబర్ మండల సువర్ణ**



కూకట్ పల్లి, మార్చి 11 (ప్రజా జ్యోతి) :

సమాజంలో మహిళలు లేకుంటే ఇంట్లో దీపం లేని కోవెల లాంటిదని ప్రగతి నగర్ వార్డ్ మెంబర్ మండల సువర్ణ అన్నారు. మంగళ వారం ప్రపంచ మహిళ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ అంగన్వాడి కేంద్రంలో ప్రగతి నగర్ వార్డ్ మెంబర్ మండల సువర్ణ బాల బాలికలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల సువర్ణ మాట్లాడుతూ మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాలలో ముందుండి, ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మహిళలు ఇంటిని చక్కదిద్దే విషయంలో ఎంత శ్రద్ధ చూపిస్తారో దేశభక్తిలో కూడా అంతే శ్రద్ధ చూపించాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శకుంతల, ఆయమ్మ సుమతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి సమన్వయంతో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు

మెదక్ (ప్రజాజ్యోతి )

కేంద్ర యువజన వ్యవహారాల మరియు క్రీడా మంత్రిత్వశాఖ,మేరా యువ భారత్ నేహ్రూ యువ కేంద్రం మెదక్ వారు తేది 11.03.2025న స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి సమన్వయంతో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీ.వై.ఎస్.ఓ దామోదర్ హాజరై స్వామి వివేకానంద చిత్ర పటానికి పులమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.డీ.వై.ఎస్.ఓ దామోదర్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, మన దేశ భవిష్యత్తు ఈ యువత చేతుల్లోనే ఉంది. ఈరోజు మనం 'అమృత కాలం' గురించి, పంచ ప్రమాణాల గురించి మాట్లాడుకుంటున్నాం. ఈ పంచ ప్రమాణాలు మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి చాలా ముఖ్యం. మన ప్రధాని మోదీ గారు మనకు ఇచ్చిన ఈ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించాలి అని అన్నారు." "మొదటిది, అభివృద్ధి చెందిన భారతదేశం అనే లక్ష్యం. రెండవది, వలసవాద మనస్తత్వాన్ని తొలగించడం. మూడవది, మన మూలాలను గౌరవించడం. నాలుగవది, ఐక్యతను పెంపొందించడం. మరియు ఐదవది, పౌరులలో కర్తవ్య భావాన్ని పెంపొందించడం. ఈ ఐదు సూత్రాలు మన దేశాన్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తాయి. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న యువతీ యువకులు ఈ సూత్రాలను తమ జీవితంలో భాగం చేసుకోవాలని నేను కోరుకుంటున్నాను" అని దామోదర్ తెలిపారు."ఈ యువ ఉత్సవం ద్వారా, మన యువత తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఒక మంచి వేదిక లభిస్తుంది. శాస్త్ర సాంకేతిక ప్రదర్శనలు, కళా ప్రదర్శనలు, రచనా పోటీలు వంటి అనేక కార్యక్రమాలు ఇక్కడ జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో పాల్గొని, మీ ప్రతిభను నిరూపించుకోవాలని, జిల్లా స్తాయి యువజన ఉత్సవంలో గెలిచిన దిగువ ప్రథమ విజేతలు రాష్ట్ర స్తాయి పోటీల్లో పాల్గొనన్నున్నారు అని ఎన్.వై కే జిల్లా యువజన అధికారి ఎం.రంజిత్ రెడ్డి తెలిపారు. సైన్స్ మేళా ప్రదర్శన- (బృంద విభాగంలో)రూ.7000/- ప్రథమ స్థానంలోపేరు : ఎమ్. వైష్ణవి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సాపూర్ 5000/- ద్వితీయ స్థానంలో పేరు : అక్షయ్ సిద్దార్థ, బృందం 3000/- తృతీయ స్థానంలో పేరు : వివేక్ చారీ ఎంజేపిటిబిసిఆరెఎస్ బృందం. సైన్స్ మేళా ప్రదర్శన(వ్యక్తిగతమైన) 3000/- ప్రథమ స్థానంలో పేరు :ఎస్. గణేష్ జెడ్.పి.హెట్చ్.ఎస్ 2000/- ద్వితీయ స్థానంలో పేరు : ఎం దిక్షికా సిద్దార్థ పాఠశాల, 1500/- తృతీయ స్థానంలో పేరు : పి నందిని టిజిటిఆర్డిసి (మహిళ) మెదక్. యువ రచయిత పోటీలో 2500/-ప్రథమ స్థానం పేరు : సారికా జిడిసి మెదక్ 1500/-ద్వితీయ స్థానం పేరు : బి.సౌమ్యా టిజిటిఆర్డిసి (డబ్ల్యూ) మెదక్ 1000/-తృతీయ స్థానం పేరు : ఎస్కె. మెహక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నర్సపూర్ యంగ్ ఆర్టిస్ట్ పోటీలో 2500/-ప్రథమ స్థానం పేరు : సుస్మిత 1500/-ద్వితీయ స్థానం పేరు : శివానీ 1000/-తృతీయ స్థానం పేరు : పి నందిని. ఫోటోగ్రఫీ పోటీ వర్క్‌షాప్ విభాగంలో 2500/-ప్రథమ స్థానం పేరు : ఎన్. లావన్యా టిజిడబ్ల్యుఆర్డిసి మహిళ కళాశాల రూ.1500/-ద్వితీయ



స్థానం పేరు : వి.వెంకటేశ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్, 1000/- తృతీయ స్థానం పేరు : గోవింద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల,మెదక్. డిక్లేమేషన్ (వకృత్య విభాగం) పోటీలో రూ.5000/-ప్రథమ స్థానం పేరు : సారికా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెడారం 2500/-ద్వితీయ స్థానం పేరు : నివేదిత మెదక్ 1500/-తృతీయ స్థానం పేరు : షైలాజా టిజిటిఆర్డిసి (డబ్ల్యూ) మెదక్. (బృంద నృత్యం విభాగం) రూ.7000/- ప్రథమ స్థానం పేరు : నివేదా బృందం 5000/-ద్వితీయ స్థానం పేరు : అక్షత బృందం 3000/-తృతీయ స్థానం పేరు : సంపూర్ణ బృందం గెలుపొందారు. ప్రతిభావంతులైన యువతి, యువకులు రాష్ట్ర స్తాయి యువజన ఉత్సవాల్లో మార్చి నెల చివర్లో పాల్గొంటారు అని జిల్లా యువజన అధికారి యెం.రంజిత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీ.ఈ.ఓ రాధాకిషన్ హాజరై పోటీల్లో వివిధ విభాగాల్లో గెలుపొందిన యువతి యువకులకు పిక మరియు ప్రశంస పత్రాలను బహుకరించారు. డీ.ఈ.ఓ రాధాకిషన్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో శాస్త్ర సాంకేతిక ప్రాజెక్టుల ప్రదర్శన, యువ కళాకారులు, రచయితలు, ఫోటోగ్రాఫర్లు, సాంప్రదాయ కళాకారుల ప్రదర్శనలు ఉంటాయి. ఈ కార్యక్రమాల ద్వారా, మన దేశ సంస్కృతి, వారసత్వం, మరియు శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశం సాధించిన విజయాలను అందరికీ తెలియజేయడం జరుగుతుంది. యువత శక్తిని దేశాభివృద్ధికి ఉపయోగించుకోవాలనేదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం" అని తెలిపారు. యెన్.వై.కే కార్యక్రమ అధికారి కిరణ్ మాట్లాడుతూ యువత తమ సృజనాత్మకతను, నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇది ఒక మంచి వేదిక అనీ,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మన దేశ భవిష్యత్తును మరింత ఉజ్వలంగా తీర్చిదిద్దడానికి యువత కృషి చేయాలి అని అన్నారు. జిల్లా స్థాయి యువ ఉత్సవంలో జిల్లా యువజన అధికారి ఎం.రంజిత్ రెడ్డి, డీ ఈ ఓ రాధాకిషన్, డీ వై ఎస్ ఓ దామోదర్, డీ.ఎస్.ఓ రాజి రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ కిరణ్ కుమార్, గణపతి సీనియర్ అధ్యాపకులు ఐక్యూఏసీ డాక్టర్ ఎన్ తిరుమల రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ పి.ఓలు మురలి, దీపికా, సురేష్, వెంకటేశ్వర్లు,అధికం రాజు, యువజన సంఘాల అధ్యక్షులు,యువజన సంఘాల ప్రతినిధులు రాజు, మొదలైన వారు 640 పైచిలు యువతి యువకులు హాజరయ్యారు.

## ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం

రాయికోడ్ మార్చి 11 (ప్రజాజ్యోతి)



రాయికోడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏరువాక కేంద్రం సంగుపేట్ వారి ఆధ్వర్యంలో రైతులకు అధిక సాంద్రత పత్తి, ఇతర పంటలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధిక సాంద్రత పత్తి సాగుపై నేలల అనుకూలత విత్తే సమయం పెరుగుదల మందుల వాడకం యాజమాన్యం పై శిక్షణ అవగాహన ఇవ్వడం జరిగింది. సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ ద్వారా ఆయిల్ ఫామ్ పంట సాగు యొక్క యాజమాన్యం పద్ధతుల దశలను సరళంగా రైతులకు వివరించడం జరిగింది. డ్రిప్పు మరియు స్ప్రిన్క్లర్ సేద్యం యొక్క సబ్సిడీ మరియు నిర్వహణ పై వివరించారు. రైతులకు ఉన్న సందేహాలు శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, సాహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ, ఏరువాక శాస్త్రవేత్తలు రాహుల్ విశ్వకర్మ, విజయ్ కుమార్, విజయలక్ష్మి,ఏవో సారిక రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంజలి, ఉద్యాన అధికారి మౌనిక రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ల పరిధిలో 76 మంది, రురల్ ఏరియాలో 116 ఎల్ఆర్ఎస్, ఈ పేమెంట్ జరిగాయి

**- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**సంగారెడ్డి ,మార్చ్ 11, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



జిల్లాలో లేఔట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్.ఆర్.ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్నవారు పూర్తి స్థాయి ఫీజు చెల్లించి ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు చొరవ చూపుతున్నారని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. రెవిన్యూ అధికారులు ,మునిసిపల్ అధికారులు .పంచాయతీ రాజ్ అధికారులతో మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ రోజు (మంగళవారం ) అన్ని మున్సిపాలిటీ ల పరిధిలో 76 మంది, రురల్ ఏరియాలో 116 ఎల్ఆర్ఎస్, ఈ పేమెంట్ జరిగాయని తెలిపారు . ఫీజు చెల్లించిన దరఖాస్తుదారులకు రిబేటును మినహాయిస్తూ, వెంటదివెంట ల్యాండ్ రెగ్యులరైజేషన్ కు సంబంధించిన ప్రొసీడింగ్ లు జారీ చేయడం జరుగుతోందని కలెక్టర్ వివరించారు. దరఖాస్తుదారులు ఫీజు చెల్లించి ప్లాట్లను క్రమ బద్దీకరించుకునేందుకు స్వతహాగా ముందుకు వస్తున్నారని అన్నారు. ప్రతి మండల కార్యాలయాలలో ఒకే హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేయాలని అన్నారు . కార్యాలయాలకు వచ్చి ఈ పేమెంట్ చేసేవారికి సహాయకచర్యలు అందించాలని అన్నారు . ఈ నెల (మార్చి) 31 లోపు పూర్తి స్థాయి ఎల్.ఆర్.ఎస్ ఫీజుతో పాటు ప్రో-రాటా ఓపెన్ స్పేస్ చార్జీలను చెల్లించే వారికి ప్రభుత్వం 25 శాతం రిబేటు వర్తింపజేస్తోందని ప్రచారం చేయాలని అన్నారు . దరఖాస్తుదారుల సౌకర్యార్థం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ అన్నారు . స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు . జన సంచార కూడళ్లలో క్రమబద్ధీకరణ పథకం (ఎల్.ఆర్.ఎస్) బ్యానర్స్ ఏర్పాటు చేసి ప్రచారం చేయాలన్నారు . ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం కల్పించిన రిబేటు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 25 శాతం రాయితీ పొందుతారని ప్రచారం చేయాలన్నారు . ఈ టెలికాన్ఫరెన్స్ లో ట్రైనీ కలెక్టర్ మనోజ్ , ఆర్ డి ఓ లు ,మునిసిపల్ కమిషనర్లు ,పంచాయతీ రాజ్ అధికారులు పాల్గొన్నారు .

## రైతు బిడ్డకు గ్రూప్ వన్ ఉద్యోగం ఆర్డిఓ ఆఫీస్ లో నయాబ్ తాసిల్దారుగా వినయ్ పోస్టింగ్

**- జూనియర్ అసిస్టెంట్ గా చంద్రకాంత్**

**- నూతనంగా పోస్టింగులు పొందిన వారిని సన్మానించిన ఆర్డీవో చంద్రకళ**

**చేవెళ్ల మార్చి 11(ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 1 గ్రూప్ 2 ఫలితాలు విడుదల చేసిన నేపథ్యంలో శంకర్పల్లి మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన వినయ్ గ్రూప్ 1కు సెలెక్ట్ అయి చేవెళ్ల ఆర్డిఓ కార్యాలయంలో డిప్యూటీ ఎమ్మార్వో గా పోస్టింగ్ పొందారు. అలాగే ఆర్డిఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న చంద్రకాంత్ గ్రూప్ 2 కు సెలెక్ట్ అయ్యారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు కుటుంబం నుంచి ఒగ్గు విట్టలయ్య వినోద దంపతులకు చంద్రకాంత్ రెండవ కొడుకు. చంద్రకాంత్ అన్న కానిస్టేబుల్. చంద్రకాంత్ విద్యాభ్యాసం చిలుకూరులో టెన్త్ పాసై వివేకానంద డిగ్రీ కళాశాలలో ఇంటర్ చదివి నిజాం డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఉస్మానియా యూనివర్సిటీ పీజీ చేశారు. ఇప్పటికే చంద్రకాంత్ రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు సెలెక్ట్ అయ్యారు. మంగళవారం చేవెళ్ల ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో చంద్రకళ డిప్యూటీ తాసిల్దార్ వినయ్ జూనియర్ అసిస్టెంట్ చంద్రకాంత్ లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కృష్ణయ్య, ఇంచార్జ్ రాజశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ చట్టం వచ్చేవరకు నియామకాలు నిలిపివేయాలి

**- పిహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య**

**- మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు**

**- మూలి మహేష్ ఆధ్వర్యంలో దీక్షలు ప్రారంభం**

**- దీక్షల్ని ప్రారంభించిన జంగయ్య**

**- మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రిలే నిరాహార దీక్షలు**

**- దళిత కులాల అభ్యర్థులు నష్టపోయే అవకాశం**

**యాచారం, మార్చి 11 (ప్రజాజ్యోతి):**



ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ చేయకుండానే ఉద్యోగాల నియామక ప్రక్రియను నిలిపివేయాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎమ్మెస్ఎఫ్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఆ నాయకులు నిరసన రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మూలి మహేష్ అధ్యక్షతన జంగయ్య దీక్షల్ని ప్రారంభించారు. అనంతరం జంగయ్య ఇతర నాయకులు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చే వరకు గ్రూప్ -1, గ్రూప్ -2, గ్రూప్ -3 ఇతర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టొద్దని పరీక్ష ఫలితాలేవి వెల్లడించకుండా నిలిపివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్గీకరణ అయ్యేవరకు జరిగే నియామకాలతో దళిత కులాల అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. నియామకాలు నిలిపివేయాలని లేని యెడల కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. వెంటనే నిర్ణయం తీసుకోకపోతే మండల కేంద్రంలో సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బండిమీది కృష్ణ, మాదిగ, బోడ కృష్ణ, నాయకులు తోట్ల బాలరాజ్, బోడ ముత్యాలు మస్కు యాదగిరి, మంద లింగం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ, యాచారం జంగయ్య, దేరంగుల ఈశ్వర్ ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా రైతుల్ని అన్ని విధాల ఆదుకోవాలి

**- బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పంతం మధు యాదవ్**

**- ఫార్మా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**యాచారం, మార్చి 11 (ప్రజాజ్యోతి):**



మండలంలోని ఫార్మ గ్రామాల రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లను అమలు చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పంతం మధు యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఫార్మ రైతుల కు రోజుకో మాట చెప్పుకుంటూ కాలం గడపడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఫ్లాట్స్, యువతకు ఉద్యోగావకాశాలు, ఇతర హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. లేని పక్షంలో రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడం ఖాయం అని అన్నారు. ఫార్మ భూములలో అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రికవరీ చేస్తామని చెప్పిన మాట ఏమయిందని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఫార్మ రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వచ్చే ఎన్నికలలో అన్ని పార్టీలతో కలిసి తగిన బుద్ధి చెప్తామని తెలిపారు.

## ఏసీబీ వలలో ఆర్ఐ

**మెదక్ (ప్రజాజ్యోతి )**



మెదక్ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు.రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానయ్య మెదక్ మున్సి పాలిటీ 2వ వార్డ్కు చెందిన శివ కుమార్ తన అక్కపేరు మీద ఉన్న ఇంటి స్థలాన్ని తన పేరు మీదకు మోటేషన్ చేయాలని కోరాడు. దానికి మున్సిపాలిటీ రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానయ్య 20 వేలు లంచం డిమాండు చేశాడు.అందులో భాగంగా 12 వేల ఒప్పద్దం కుదిరింది దీనితో బాధితుడు ఏసీబీ ని ఆశ్రయించాడు. అందులో భాగంగా. మంగళవారం నాడు మధ్యానం మెదక్ హైదరబాద్ ప్రధాన రహదారి పై బాధితుడు నుండి 12 వేలు లంచం తీసు కుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.. రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానయ్యను అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నట్టు ఏసిబి డిఎస్ పి సుదర్శన్ తెలిపారు. ఈ సోదాలో సిఐలు వెంకటేశ్వర్లు, రమేష్ రామారావు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చ్ 11**



మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో మంగళవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులే ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి పాఠాలు బోధించారు డిటిడిఓ గా రాఘవ హెచ్ డబ్ల్యు ఓ గా అరవింద్ నాయక్ అటెండర్ గా కృష్ణమూర్తి పీఇ టిగా నితిన్ మరి కొంతమంది విద్యార్థులు ఉపాధ్యా యులుగా విధులు నిర్వహించారు బోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు పాఠశాల హెచ్ డబ్ల్యు ఓ జయరాజ్ ఉపాధ్యాయుల బృందం బహు మతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గయ్య నరేందర్ రాజేశ్వరి మంజుల వినోద సత్యా గౌడ్ గేమ్సింగ్ పిఈటి పోనీల్ ఏఎన్ఎం వెన్నెల తదితరులు ఉన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు అందజేసిన మాజీ ఎంపీటీసీ స్వప్న కిషోర్ గౌడ్..



కొడిపల్లి ప్రజా జ్యోతి మార్చ్ 11

మండలంలోని రాయిలపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 40 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, స్కెలు, హాల్ టికెట్ కవర్ తిమ్మాపూర్ మాజీ ఎంపీటీసీ సార సప్న కిషోర్ గౌడ్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సార సప్న కిషోర్ గౌడ్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు విద్యార్థులు కష్టపడి 10 జిపి సాధించి మండలంలోని టాపర్ రాయిలపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాయిలపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లవీన జ్యోతి, మాజీ ఎంపీటీసీ సారా శంకర్ గౌడ్, ఆంజ గౌడ్, రమేష్ గౌడ్, మొగుల గౌడ్, షేకులు, ప్రతాప్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఏఐ వర్క్ షాప్ లో నారాయణ పేట జిల్లా పైలట్ ప్రాజెక్ట్ వివరాల ప్రదర్శన చేసిన డీఈవో




(ప్రజా జ్యోతి) మార్చి/ 11/2025/

నేడు హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో పాఠశాల విద్యా సంచాలకులు ఈ వి నరసింహ రెడ్డి, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ జి రమేష్ గార్ల ఆధ్వర్యంలో జరిగిన ఏఐ వర్క్ షాప్ లో గత నెల 24.2.2025న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం అయిన 6 జిల్లాల్లో నారాయణ పేట జిల్లాలో ప్రారంభం అయిన పైలెట్ ప్రాజెక్ట్ వివరాలను డిఈఓ గోవింద రాజు, ఏయంఓ విద్యాసాగర్ గార్లు పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అదేవిధంగా కృష్ణ మండలంలోని ప్రాథమిక పాఠశాల ముడుమాల యందు యందు జరుగుతున్న ఏఐ తరగతులను, రికార్డులను చూయించారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, టీచర్ రవి కుమార్, విద్యార్థిని యం తేజశ్వినితో ఏఐ ప్రాజెక్ట్ పై ఫీడ్ బ్యాక్ తీసుకొని ప్రత్యేకంగా అభినందించారు.. తేది 15.3.2025 నుండి మిగిలిన 27 జిల్లాలలో కృత్రిమ మేధ (ఏఐ) పైలట్ ప్రాజెక్ట్ క్రింద అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో 33జిల్లాల డీఈవోలు,ఏయంఓలు, మరియు సెలెక్టెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతనంగా ఆర్.పి ఫంక్షన్ హాల్

- మూర్తుజగూడ గ్రామంలో ముఖ్య అతిథులుగా పామేన భీమ్ భరత్ చేత ప్రారంభం
- మాజీ సర్పంచ్ రామగల్ల యాదమ్మ వీరయ్య




మొయినాబాద్ మార్చ్ 11 (ప్రజా జ్యోతి )

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ముర్తుజగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామగల్ల యాదమ్మ,వీరయ్య వ్యవసాయ క్షేత్రంలో నూతనంగా ఆర్.పి ఫంక్షన్ హాల్ ను అత్యాధునిక వసతులతో అందరికి అందుబాటులో తీసుకొని వచ్చారు. ఈ ఫంక్షన్ హాల్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ హాజరయ్యారు. వారి చేతుల మీదుగా నూతన కళ్యాణ వేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో అందరికి మంచి సౌకర్యాలతో, అత్యాధునిక వసతులు కల్పిస్తూ అందరికి అందుబాటులో ఉండడం హర్షించ దగ్గ విషయం అని ఆయన తెలిపారు. చుట్టుపక్కల గ్రామస్థులు ఈ ఫంక్షన్ హాల్ ను సద్వినియోగం చేసుకోవాలని అని అన్నారు. బుకింగ్ చేసుకునే వారికి మంచి సౌకర్యలు ఇస్తూ ప్రతి ఒక్కరి మన్ననలు పొంది అంతకంతకు అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఫంక్షన్‌హాల్ యొక్క యజమానులకు శుభాకాంక్షలు తెలిపి ప్రతి పేద వారు కూడా ఈ ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమాలు జరుపుకునే విధంగా వారికి కూడా రాయితీలు ఇస్తూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, ఎల్లేష్ , హేమలత,మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు ,

# దళిత రైతుపై ఏఎంసి చైర్మన్ ప్రతాపం జాబ్ మేళా జరుగుతుండగా పెట్రోల్ పోసుకొని రైతు ఆత్మహత్య యత్నం

- పొలంలో బోరు వేయనివ్వడం లేదని చైర్మన్ పెంటయ్య గౌడ్ పై బాధితుని ఆరోపణ






చేవెళ్ల మార్చి 11(ప్రజా జ్యోతి):

తన వ్యవసాయ పొలంలో చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ బోరు వేసుకొని ఇవ్వడం లేదని తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి పోలీసుల పంపి తమ బోరు వేయకుండా ఆపారని ఆరోపిస్తున్నాడు. మంగళవారం కేజీఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జాబ్ మేళా నిర్వహిస్తుండగా చేవెళ్ల మండలం నాన్ చెరు గ్రామానికి చెందిన మాదిగ వలం బాయ్ తండ్రి చంద్రయ్య అనే రైతు తమ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేశారు. ఇది గమనించిన పోలీస్ లు పెట్రోల్ బాటిల్ గుంజుకొని అతన్ని నిలువరించారు. ఇది విషయం బాధితుల వివరాల ప్రకారం నాంచేర్ గ్రామం సర్వే నంబర్ 56 /3లో రెండు ఎకరాలు (2:00) లావుని పట్టా మాదిగ చంద్రయ్య తండ్రి పోచయ్య పేరును1993లో అప్పటి ప్రభుత్వం పట్టా సర్టిఫికేట్ ఇచ్చింది. అప్పటినుంచి ఆ భూమిని ఆ కుటుంబం వ్యవసాయం చేస్తుంది. ఈ 56 సర్వే నెంబర్లో దాదాపు 25 ఎకరాల భూమి ఉండగా అందులో కొంత భాగం ప్లాటింగ్ చేశారని తెలిసింది. దాని పక్కనే ఉన్న ఈ రెండెకరాల పొలంలో సోమవారం చంద్రయ్య బోరు వేస్తుండగా చేవెళ్ల పోలీస్ స్టేషన్ నుండి కొంతమంది పోలీసులు వచ్చి చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ మీపై కంప్లైంట్ ఇచ్చారు. మీరు బోరు ఆపి పీఎస్ కు రావాలని చెప్పడంతో మార్చి 10న రాత్రి 300 ఫీట్లు వేసిన తర్వాత ఆఫ్ చేయించారు. అదే రోజు రాత్రి సమయంలో పీఎస్‌కి వచ్చామని బాధితులు మీడియాతో చెప్పుకున్నారు. గత సంవత్సరం కూడా 90 ఫీట్లు బోరు వేసిన తర్వాత చైర్మన్ పెంటయ్య గౌడ్ ఇదే తరహాలో పోలీసులను పంపి ఆపించారని తమ గోడు వెల్లబోసుకున్నారు. పైసా పైసా కూడబెట్టి బంగారం సైతం అమ్మి బోర్ వేశామని 300 ఫీట్ లలో కొద్దిగా తడి తగిలే సమయానికి పోలీసులు వచ్చి భోర్ ఆఫ్ చేయడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నామని గోడు చెపుతున్నారు. వ్యవసాయం చేసుకునే మేము గత కొన్నాలుగా ఈ పరిస్థితులు నెలకొనడంతో మనస్థాపం చెంది తమ అన్న వల్లభాయ్ ఎమ్మెల్యే ముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని అంబేద్కర్ తండ్రి చంద్రయ్య మీడియాతో చెప్పారు. బాధితులు చెప్పిన వివరాల ప్రకారం 56 సర్వే నెంబర్‌లో ఉన్న లావుని పట్టాలో ఉండం టున్న వెంచర్ పై కూడా విచారణ చేపట్టాల్సిన అవసరం అధికారులపై ఉంది. చేవెళ్ళ ఏఎంసీ చైర్మన్ పెంటయ్య గౌడ్ ఆత్మహత్య యత్నం చేసిన వలం భాయ్ భూమికి నాకు నాకు ఎలాంటి సంబంధం లేదు. మధ్యాహ్నమే ఊర్లో పంచాయతీ పెట్టి మాట్లాడాము. బోర్ వేసుకుంటే ఆయన ఇష్టం నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఊర్లో కొందరు కొందరు రాజకీయం చేస్తున్నారు. నేను బద్నాం కాదల్చుకోలేదు..

# దశదిన కర్మలో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి

నాగర్ కర్నూల్ మార్చ్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



గత వారం రోజుల క్రితం సింగల్ విండో వైస్ చైర్మన్ చిలుక రాందేవ్ రెడ్డి తల్లి గారైన చిలుక సరోజనమ్మ అనారోగ్యం కారణం వలన మృతి చెందిన విషయం విధితమే. మంగళవారం తిమాజిపేట్ మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలో దశ దిన కార్యక్రమములో మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి పాల్గొని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమం లో మహబూబ్ నగర్ జిల్లా మాజీ మున్సిపాల్ వైస్ చైర్మన్ కొర్గల్ యాదయ్య, సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు సొగాది వేణుగోపాల్ గౌడ్, ప్రనిల్ చందర్,శ్రీకాంత్, మాజీ సర్పంచ్ మురళీధర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఎల్ ఎన్ పై ఆన్లైన్ శాంపిల్ సర్వే

**కోడంగల్ మార్చి 11 ప్రజా జ్యోతి న్యూస్::**

వికారాబాద్ జిల్లా విద్యాధికారి ఆదేశాల ప్రకారం కొడంగల్ మండలము హుస్సేన్పూర్ గ్రామంలో ని ప్రాధమిక పాఠశాల హుస్సేన్ పూర్‌లో ఎఫ్ ఎల్ ఎన్ స్టేట్ టీమ్ పరిశిలకులు జైన్ డైట్ ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ మమత సందర్శించారు.అభ్యసన సామర్థ్యాలపై అధ్యయనం: మూడు రోజులు 50 పాఠశాలల్లో రెండో తరగతి విద్యార్థుల సృజనాత్మకతను అంచనా వేసే లక్ష్యం: విద్యారంగంతో పాటు అన్ని వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపిన కరోనా అనంతరం మొదటి బ్యాచ్‌గా పరిగణించే రెండో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసేందుకు ఎన్‌సీఈఆర్‌టీ చేపట్టిన అధ్యయనం జిల్లాలో సోమవారం ప్రారంభమంది. జిల్లాలో ఎంపిక చేసిన 50 ప్రభుత్వ పాఠశాలల్లో మూడు రోజులపాటు ఈ సర్వే కొనసాగనుంది. ప్రాథమిక విద్యలోనే విద్యార్థుల సామర్థ్యాన్ని గుర్తించి లోపాలను అధిగమించేలా ప్రణాళికల రూపకల్పనకు ఈ సర్వే వేదిక కానుంది. ఇప్పటికే అమలులో ఉన్న తొలిమెట్టులో భాగంగా ఈ సర్వే కొనసాగనుంది. జిల్లా మొత్తంలో 50 పాఠశాలలు సర్వే కోసం ఎన్‌సీఈఆర్‌టీ ప్రతీ జిల్లాలో 50 పాఠశాలలను ఎంపిక చేసింది. ప్రతి జిల్లాలో 50 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్‌ను అందుకు నియమించింది. ఈనెల 10, 11, 12వ తేదీల్లో సర్వే కొనసాగనుంది. ఎన్‌సీఈఆర్‌టీ రూపొందించిన ప్రశ్నావళి ఆధారంగా



ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ రెండో తరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేస్తారు. మీడియం ఆధారంగా తెలుగు, ఇంగ్లీష్ పుస్తకం చదవడం, రాయడం, అక్షరాలు, అంకెల గుర్తింపు, అవగాహన తదితర సామర్థ్యాలను అంచనా వేస్తారు. ప్రతీ పాఠశాలలో ఎనిమిది మంది విద్యార్థులను మాత్రమే ప్రామాణికంగా తీసుకుంటారు. అంతకు తక్కువగా విద్యార్థులు ఉంటే అందరినీ సర్వే ఆధారంగా ప్రశ్నిస్తారు. సర్వేను జిల్లా విద్యాశాఖ పర్యవేక్షిస్తుంది. సోమవారం తెలుగు సామర్థ్యాల పరిశీలన పూర్తి కాగా, 11న ఆంగ్లం,12న గణితం సర్వే కొనసాగనుందని పాఠశాల హెడ్మాస్టర్ ఇల్లూరి క్రాంతికుమార్ తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న రంజాన్ ఉపవాసాలు





**నాగర్ కర్నూల్, మార్చి 11 ప్రజా జ్యోతి**

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కావడంతో రంజాన్ ఉపవాసాలు కొనసాగు తున్నాయి. ముస్లింలు తప్పనిసరిగా రోజా (ఉపవాసం) పాటిస్తున్నారు.ఉపవాసాలలో భాగంగా సూర్యోదయం కంటే ముందు వేకువ జామున 3-00 గంటల నుండి 5-00 గంటలలోపు సహర్ పేరిట భోజనాలను పూర్తి చేస్తూ సాయంత్రం సూర్యాస్తమయం వరకు ఐదేళ్ల బాలుడు నుంచి 90 ఏళ్ల వృద్ధుడి వరకు అందరూ ఉపవాసాలు నిష్ఠగా ఉంటున్నారు. ఉపవాస దీక్ష ప్రత్యేకతలు ముస్లిం క్యాలెండర్ " హిజ్రీ "ప్రకారం రంజాన్ మాసానికి పలు ప్రత్యేకతలు ఉన్నాయి.ఈ మాసంలో దీక్షలు పాటించి మనస్ఫూర్తిగా ప్రార్థనలు చేసేవారి కోరికలను అల్లాహ్ తీరుస్తాడని ముస్లింలు నమ్ముతారు.రంజాన్ మాసంలోని 30 రోజుల దీక్షలను మూడు భాగాలుగా విభజించి వాటికి ప్రధాన్యతలను కల్పించారు.మొదటి 10 రోజులు దీక్షలు పాటిస్తే అల్లాహ్ కరుణ వర్షం కురివిస్తాడని,10 నుంచి 20 రోజుల దీక్షలు పాటిస్తే చేసిన పాపాలు హరిస్తాడని మిగిలిన 10 రోజుల దీక్షలను పూర్తిచేస్తే నరక బాధ తప్పిస్తాడని నమ్ముతారు.రంజాన్ మాసంలో ముస్లింలు తమ జీవిత విధానాన్ని పూర్తిగా మార్చుకుని ఉపవాసంతో పాటు దైవారాధన, దానధర్మాలు చేస్తారు. ఉపవాస వ్రతం మనిషిలో త్యాగం, కారుణ్యం, సానుభూతి, ప్రేమ వంటి భావాలను కలిగిస్తుందని,ఉపవాసం ఒక నిర్బంధ సైనిక శిక్ష లాంటిదని చెప్పవచ్చు.ఉపవాసలో మనిషి పాప కార్యాలకు, అబద్దాలకు, అన్యాయానికి,పరనిందకు దూరంగా ఉంటూ 30 రోజుల పాటు మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.దివ్య "ఖురాన్" ఈ మాసంలోనే దివి నుంచి భువికి దిగి వచ్చిందని వారి నమ్మకం. ఉపవాస దీక్షసమయంలో లాలాజలాన్ని సైతం మింగకుండా రోజుకు ఐదుసార్లు ఫజర్, జోహార్, మగ్రిబ్, ఇషా నమాజులు చదవడంతో పాటు అల్లాహ్‌ను ప్రసన్నం చేసేందుకు ఖురాన్‌ను పటిస్తారు. సూర్యా స్థమయం సమయంలో మగ్రిబ్ నమాజ్ కంటే ముందు ఇఫ్తార్‌తో దీక్షను విరమి స్తారు. ఇఫ్తార్ సందర్భంగా పండ్లు, ఫలాలతో పాటు ఖార్జురం తప్పనిసరిగా తీసు కుంటారు .తరావీహ్ పేరిట 26 రోజులపాటు ఖురాన్‌లోని సూక్తులను కంఠస్థం చేసిన హాఫీజ్(మతగురువు) ఆధ్వర్యంలో ప్రత్యేక నమాజులు చేయిస్తారు.ఈ మాసంలో ముస్లింలు జకాత్, ఫిత్రా,సద్ ఖాల పేరుతొ తమ సంపాదన,ఆస్తిలోని కొంత భాగాన్ని పేదలకు దానం చేస్తారు.

-నోరూరించే హరీస్:-రంజాన్ అనగానే హరీస్, హలీం వంటకాలు గుర్తుకు వస్తాయి.వీటిలో పోషక విలువలు అధికంగా ఉండడంతో వీటిని తినేందుకు అసక్తి చూపుతారు. ఉపవాస దీక్ష చేసేవారు ఎక్కువగా ఇఫ్తార్ తర్వాత హరీస్, హలీం ఆరగిస్తారు.మాంసం నెయ్యి గోధుమ రవ్వతో పాటు దాదాపు 20 రకాల దినుసులను హరీస్,హలీం తయారీకి ఉపయోగిస్తారు. ఖార్జురం ఈద్ ఫలం :ఖర్జూరం అంటే రంజాన్ ఈద్ ఫలంగా ప్రసిద్ధి 100 గ్రాముల ఖర్జూరంలో 234 కేలరీల శక్తి,1.8 గ్రాముల ప్రోటీన్లు,55.6 గ్రాముల కార్బోహైడ్రేట్స్,0.5 గ్రాములు కొవ్వు,7.6 గ్రాముల పీచు పదార్థం,4 మి.గ్రా.ల సోడియం, 60.9 మి.గ్రాముల పొటాషియంతో పాటు ఐరన్ విటమిన్-బి పుష్కలంగా ఉంటాయి.

-రంజాన్ వరాలను కురిపించే మాసం: రంజాన్ అంటే వరాలను కురిపించే మాసం.ఈ నెలలో ప్రతి ఒక్కరూ ఎంత వీలైతే అంత సమయం ఖురాన్ తో గడపుతు,దాన ధర్మాలకు ప్రధాన్యత ఇస్తారు. మనిషి తన జీవితంలో చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం పొంది అల్లాహ్ చూపిన మార్గానికి దగ్గరయ్యేందుకు రంజాన్ కు మించిన మాసం మరొకటి లేదు.

## నాగుపాముకు చికిత్స..పామును పట్టుకునే క్రమంలో గాయపడ్డ నాగుపాము

**-చికిత్స అందించి జడ్చర్ల డిగ్రీ కళాశాలలోని జీవ వైవిధ్య సంరక్షణలో పాము**



**జడ్చర్ల : మార్చ్ 11 (ప్రజా జ్యోతి)**

నియోజకవర్గంలోని జడ్చర్ల మండల పరిధిలో అల్వాన్ పల్లి గ్రామంలో నాగుపాము ను గుర్తించిన యువకులు సర్పరక్షకుడు డా. సదాశివయ్యకు సమాచారం అందించారు. వెంటనే ఆయన శిష్యులు రాహుల్ మరియు రవీందర్ లు అక్కడికి చేరుకునేలోపు పాము రంద్రం లోకి పోయింది. ఆ రంధ్రాన్ని గ్రామస్థులు తవ్వుతుండగా గడ్డపార పాము యొక్క నడుము లో దిగబడింది. గాయం తో ఉన్న పాము చాలా కోపంగా బయటకి రావడంతో గ్రామస్థులు పారి పోయారు. ఆ పామును రాహుల్, రవీందర్ లు చాకచక్యంగా పట్టుకుని డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని జీవవైవిధ్య సంరక్షణ మరియు విద్యాకేంద్రంకు తరలించారు. అక్కడ దానికి డా. సదాశివయ్య చికిత్స చేసి కట్టుగట్టి సురక్షితంగా కాపాడుతున్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో పాములను రక్షించిన డా. సదాశివయ్య బృందాన్ని గ్రామస్థులు అభినందించారు.

## రాయపోల్ తాహసిల్దార్ దివ్య బదిలీ

**- నూతన రాయపోల్ మండల తాసిల్దారుగా శ్రీనివాస్**



**రాయపోల్. మార్చి.11. ప్రజా జ్యోతి**

రాయపోల్ మండల తాహసిల్దారుగా గత రెండు సంవత్సరాలు గా ఇక్కడ విధులు నిర్వహించిన తాహసిల్దార్ దివ్య బదిలీపై కొమరవెల్లి మండలానికి వెళ్లారు. కాగా రాయపోల్ నూతన తాహిసిల్దార్‌గా డి ఎ.ఓ.ఈ శ్రీనివాస్ ను రాయపోల్ తాహసిల్దారుగా బాధితులు అప్పగించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ మాను చౌదరి ఉత్తర్వులు జారీ చేశారు. తాహసిల్దారుగా ఎవరు వచ్చినా సామాన్య రైతుల సమస్యలు పరిష్కారం కావడం లేదని రైతులు నిత్యం కార్యాలయం చుట్టూ తిరిగి విసిగెత్తిపోతున్నారు. కార్యాలయంలో ఒకరిద్దరు వ్యక్తులతో వ్యవహారం నడుస్తుండడంతో కొత్తగా వచ్చిన తాహసిల్దార్లకు ఏమి అర్థం కాకపోవడంతో తమకు ఎందుకులే అన్నట్టుగా వ్యవహరించడంతో సామాన్య రైతులు పడరని పాటు పడుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు కార్యాలయం వద్దకు వచ్చి నిమిషాల మీద పనులు చేసుకుని కార్యాలయ సిబ్బందికి ముడుపులు చెల్లించుకొని వెళ్ళిపోతున్నారు. ఈ విషయం పై గతంలో పలుమార్లు పలు గ్రామాల రైతులు కార్యాలయం ముందు ఆందోళన చేసినప్పటికీ ఎవరు పట్టించుకోలేదు. కొత్తగా వస్తున్న తాహసిల్దార్ తమ సమస్యలను పట్టించుకోవాలని పలు గ్రామాల సామాన్య రైతులు వేడుకుంటున్నారు.

## పరువు హత్యలు చేసేవాళ్ళకు ప్రణయ్ తీర్పు కనివిప్పు కావాలి.

**- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**



**రాయపోల్ మార్చి 11 ప్రజా జ్యోతి**

కులాంతర, మతంతర వివాహలను అడ్డుకునే వాళ్ళకు ప్రణయ్ తీర్పు కనివిప్పు కావాలని మంగళవారం నాడు గజ్వేల్ లో ఒక ప్రకటనందు డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, మైసయ్య గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2018 లో మిర్యాలగూడకు చెందిన ప్రణయ్,అమృత వర్షిణి ప్రేమ వివాహం చేసుకోవడంతో కులాలు వేరు కావడం వలన పరువుపోయిందని అమృత తండ్రి మారుతిరావు పథకం ప్రకారం సుఫారితో ప్రణయ్ ను హతమార్చిన ఘటనందు తప్పును తెలుసుకొని కలతచెంది మారుతిరావు హత్మహత్య చేసుకొవటం జరిగింది. కులదురంహా కార హత్యకు గురైన ప్రణయ్ హంతకులకు ఒకరికి ఉరి శిక్ష, అరుగురికి జివిత ఖైది నల్గొండ ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అదనపు కొర్టు తీర్పు ఇవ్వటం పట్లపరువు హత్యలు చేసేవాళ్ళకు కను విప్పుకలు గాలన్నారు. ఇటువంటి ఘటనలు చేసే వాళ్ళకు ఇకనైన మానుకొని మనుసులను అర్థం చేసుకొని సమాజంలో మార్పును గమణించా లన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు నిధులు మంజూరు కు హర్షం

**- మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్**



**మెదక్ ( ప్రజాజ్యోతి )**

మెదక్ నియోజక వర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి రూ.200 కోట్లు నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మోల్సా బ్ కృతజ్ఞతలు చెప్పారు. అదేవిధంగా నిధుల మంజూరుకు కృషి చేసిన మెదక్ ఎంఎల్ఏ మైనం పల్లి రోహిత్ కి సహకరించిన ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేకల రవి, గూడూరి ఆంజనేయులు పాల్గొన్నారు.

## కస్తూర్బా స్కూల్లో విద్యార్థినిలకు మహిళల రక్షణ చట్టాల పై అవగాహన కల్పించిన

**- ఎస్సై విక్కుర్తి రఘుపతి**

**రాయపోల్ మార్చి 11 ప్రజా జ్యోతి**




ర్యాగింగ్,ఇవిటీజింగ్,పోక్సో, హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు ,నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన రాయపోల్ ఎస్ఐ రఘుపతి, గజ్వేల్ షీటీమ్ బృందం అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు అన్నారు సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందిమహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో సిబ్బంది అందుబాటులో ఉంటు ఓందని మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత అని అన్నారు ఈ సందర్భంగా రాయపోల్ ఎస్ఐ రఘుపతి మాట్లాడుతూ చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. కష్టపడి చదవాల్సిన వయస్సులో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు, కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. భారతదేశంలో నూతన చట్టాలు జూలై 1 నుండి అమలు చేయడం జరుగుతుందన్నారు ప్రతి ఒక్కరూ నూతన చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని పేర్కొన్నారు. మహిళలు మరియు పిల్లలు ఎవరితోటైనా హింసకు ఎవరైనా హేళనంగా మాట్లాడిన మౌనం వీడి తల్లిదండ్రులకు కానీ స్నేహితులకు కానీ చెప్పుకోవాలని సూచించారు లేనిపక్షంలో డయల్-100 కు కాల్ చేసి పోలీస్ సహాయం పొందాలని సూచించారు. మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతు ందన్నారు. పిల్లలు మహిళలు ఏమైనా సమస్యలు ఇంట్లో కానీ బయట కానీ ఎదుర్కొంటే వెంటనే షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343 మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435, సమాచారం అందించాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సుగంధాలత, మరియు ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, మహిళ కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట నేరస్తులపై కఠినంగా, బాధితులకు అండగా నిలవడం ఫ్రెండ్లీ పోలీసింగ్



**- 2.84 లక్షల వ్యయంతో నూతన ఏసిపి కార్యాలయం**

**- ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్, మార్చి 11 (ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం శాంతిభద్రతలకు పెద్దపీట వేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో 2 కోట్ల 84 లక్షల రూపాయలతో ఆధునిక టెక్నాలజీతో నూతనంగా నిర్మించిన హుస్నాబాద్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంను మంగళవారం ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్, జిల్లా కలెక్టర్ మను చౌదరి, పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతి భద్రతలు ఉన్నప్పుడే రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు నిస్తుందన్నారు. నేరస్తులపై కఠినంగా వ్యవహరించడం, బాధితులకు అండగా నిలవడం ఫ్రెండ్లీ పోలీసింగ్ అర్థమని తెలిపారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది శాంతి భద్రతల గురించి అద్భుతంగా పనిచేస్తున్నారని కొనియాడారు. బాధితులకు సత్వర న్యాయం అందించడానికి పోలీసులు ఎల్లవేళలా ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలు ఏ సమస్య ఉన్నా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు నేరస్తులపై కఠినంగా వివరించాలని బాధితు లకు అండగా నిలవాలని సూచించారు. బాధితులు ఏదైనా సమస్య గురించి పోలీస్ స్టేషన్ కు వస్తే హక్కున చేర్చుకుని సామరస్యంగా సమస్యలు పరిష్కరించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలన్నారు. ఏసీపీ కార్యాలయం అద్భుతంగా నిర్మించడం జరిగిందన్నారు. రాబోవు రోజులలో పోలీసులు నూతన టెక్నాలజీ ఉపయోగించి విధులు నిర్వహి స్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే రాష్ట్ర అభివృద్ధి త్వరగా జరుగుతు ందన్నారు. ప్రజలు ఏ సమస్యలు ఉన్న నేరుగా పోలీసులను సంప్రదిం చాలి: ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రమేష్ నూతనంగా నిర్మించిన ఏసీపీ కార్యాలయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్‌చే ప్రారంభించు కోవడం జరిగిందని ఈరోజు నుండి ఈ కార్యాలయం నుండి ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందన్నారని ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ పేర్కొన్నారు. ప్రజలు ఏ సమస్యలు ఉన్న నేరుగా పోలీసులను సంప్రదిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ లు కిరణ్, శ్రీధర్, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, చేర్యాల సీఐ శ్రీను, హుస్నాబాద్ డివిజన్ ఎస్ఐలు తోట మహేష్ , అభిలాష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ డిపార్ట్మెంట్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

